# మహానది

MAHANADI TELUGU DAILY

Website: www.mahanadi.net

RNI No. TELTEL . 12/48343

రంగారెడ్డి | సంపుటి : 4 | సంచిక : 155 | | ఎడిటర్ : మామిడి సోమయ్య | ఆదివారం | ఆగస్టు | 10 | 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00


## చిన్నారులతో ప్రధాని మోడీ రక్షాబంధన్ వేడుకలు..



హైదరాబాద్,ఆగస్టు,09: దేశవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోడీ రక్షాబంధన్ వేడుకలను చిన్నారులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులతో ఘనంగా జరిపారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఉదయం పలువురు పాఠశాల విద్యా ర్థులు, బ్రహ్మకుమారి సభ్యులు రాఖీ కట్టారు. దీంతో ప్రధాని చేయి మొత్తం రాఖీలతో నిండిపోయింది. అనంతరం మోడీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ షేర్ చేశారు. దీంతో సమాజిక మాధ్యమాల్లో ఫోటోలు, వీడియోలు వైరల్‌గా మారాయి.



## సృష్టి కేసులో వైసీపీ నేత సోదరుడు పాత్రపై అనుమానాలు..?

హైదరాబాద్,ఆగస్టు,09: సృష్టి ఫెర్టిలిటీ కేసులోవైసీపీ కీలక నేత సోదరుడు కీలకంగా ఉన్నట్లు సమాచారం. సృష్టి కేసులో అరెస్ట్ అయిన విశాఖ కేజీహెచ్‌కు చెందిన ముగ్గురు వైద్యులు ఉన్నారు. ఈ ముగ్గురులో ఒకరు డాక్టర్ వాసుపల్లి రవికుమార్ కూడా ఉన్నారు. కేజీహెచ్‌లో అనస్థీషియాలజీ విభాగాధిపతిగా, డిప్యూటీ సూపరింటెండెంట్‌గా రవి కుమార్ కొనసాగుతున్నారు. రవి కుమార్ వైసీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్‌కు సోదరుడు అవుతారు. అయితే, వైసీపీ హయాంలో రవికుమార్ బదిలీ అయ్యారు. తిరిగి కొద్ది రోజులకే డిప్యూటేషన్‌పై కేజీహెచ్‌కు రవికుమార్ వచ్చారు. డాక్టర్ రవికి సృష్టి కేసులో నమ్రత భారీగా డబ్బులు ముట్టజెప్పినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. 1988లో ఎంబీబీఎస్‌లో డాక్టర్ నమ్రత, డాక్టర్ రవి ఇద్దరు ఒకే బ్యాచ్‌లో వైద్య విద్య పూర్తి చేశారు...

## భారత్, ఒమన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ,ఆగస్టు,09:భారత్,ఒమన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినట్టు తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య ఇప్పటికే డీల్ జరిగిందని అగ్రిమెంట్ పత్రాన్ని ఒమన్‌లో అరబిక్ లోకి అనువదించిన తర్వాత రెండు దేశాలు ఆమోదిస్తాయని ఓ సీనియర్ అధికారి తెలిపారు. త్వరలోనే అధికారికంగా ప్రకటించే చాన్స్ ఉందని తెలిపారు. కాంప్రహెన్సివ్ ఎకనా మిక్ పార్టనర్ షిప్ అని పిలవబడే ఈ అగ్రిమెంట్ కోసం 2023 నవంబర్ లో ఇరు దేశాల మధ్య అధికారికంగా చర్చలు ప్రార ంభమయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా చర్చలు ముగిశాయి. ఇద్దరు వాణిజ్య భాగస్వాములు తమ మధ్య వర్తకం చేయ బడిన వస్తువులపై కస్టమ్స్ సుంకాలను గణనీయంగా తగ్గించ డం, తొలగించడం చేస్తారు. అంతే గాక సేవల్లో వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, పెట్టుబడులను ఆకర్షించడా నికి వారు నిబంధనలను కూడా సులభత రం చేయనున్నట్టు సమాచారం. కాగా,గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దే శాల్లో ఇండియాకు ఒమన్ మూడో అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానంగా ఉంది. భారత్ ఇప్పటికే మరొక జీసీసీలో సభ్యదేశమైన యూఏఈతో ఈ తరహా ఒప్పందాన్ని కలిగి ఉండగా, ఇది మే 2022లో అమల్లోకి వచ్చింది.



## కేసీఆర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు..

హైదరాబాద్,ఆగస్టు,09:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు.. ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. రక్షా బంధన్ సందర్భంగా కేసీఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ.. చెల్లెలు వినోదమ్మ ఆయనకు రాఖీ కట్టారు. ఏటా రాఖీ పండగ రోజు కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కడుతూనే ఉన్నారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లిన ఆయన సోదరీమణులు.. రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. కేసీఆర్‌కు హారతి పట్టి, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ తన సోదరీమణుల కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. అయితే ఈ రాఖీ వేడుకలకు కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దూరంగా ఉండటం గమనార్హం. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్‌కు, కేసీఆర్ కుటుంబానికి దూరంగా ఉంటున్న కల్వకుంట్ల కవిత.. ఇవాళ కూడా రాకపోవడం గమనార్హం.

## ఆర్‌జికర్ మెడికల్ కాలేజ్ హత్యాచార ఘటనకు ఏడాది పూర్తి..

### పెద్ద ఎత్తున నిరసన.. లాఠీచార్జ్



కోల్‌కతా,ఆగస్టు,09:గత ఏడాది దేశ వ్యాప్తంగా పెను సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్‌జికర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో 31 ఏళ్ల పోస్ట్-గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై మరోసారి పెద్ద ఎత్తున ఆందోళన చెలరేగింది. ఆ ఘటనలో పూర్తి స్థాయి న్యాయం జరగలేదంటూ ప్రజలు రోడ్డుపైకి వచ్చారు. ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగి ఏడాది పూర్తైన నేపథ్యంలో 'నబన్న అభియాన్' పేరుతో శనివారం(ఆగస్టు, 9వ తేదీ) మార్చ్ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో బాధిత తల్లిదండ్రులతో పాటు ప్రతిపక్ష బీజేపీ, పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని పలు ప్రాంతాలతో పాటు పారిశ్రామిక నగరం హౌరాలో కూడా పెద్ద ఎత్తును నిరసన కార్యక్రమం జరిగింది.

## ఈసీపై నమ్మకం లేకుంటే రాహుల్ రాజీనామా చేయాలి.. బీజేపీ

న్యూఢిల్లీ,ఆగస్టు,09:కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘంపై నమ్మకం లేకపోతే లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా డిమాండ్ చేశారు. ఈసీపై రాహుల్ నిరాధారమైన ఆరోపణలు చేశారని తెలిపారు. భాటియా శనివారం మీడియాతో మాట్లాడారు. రాహుల్ ప్రకటనపై ఈసీ ఎవిడెన్స్ అడిగితే ఇవ్వడానికి నిరాకరించారన్నారు. ఎన్నికల సంఘం నిజాయితీపై ఎటువంటి సందేహం లేదని అత్యున్నత న్యాయస్థానం గుర్తించిందని, పారదర్శకం సంస్థగా అనేక సంవత్సరాలుగా ఈసీ తన ఖ్యాతిని పెంచుకుందని చెప్పారు. ఎలక్షన్ కమిషన్‌పై విశ్వసనీయత లేకపోతే రాహుల్, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు కూడా రిజైన్ చేయాలన్నారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఫలితాలను అంగీకరించి వ్యతిరేకత ఉన్న చోట తిరస్కరిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘంపై నిందలు వేయడం మానుకోవాలని సూచించారు.






## గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై ఈసీ వేటు..

న్యూఢిల్లీ,ఆగస్టు,09:దేశంలో గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. 334 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం జాబితా నుంచి తొలిగించింది. వాటిని గుర్తింపు పొందని పార్టీలకు నిర్ధారించినట్లు ఈసీ చెప్పుకొచ్చింది. 2019 నుంచి ఆ పార్టీలు ఎన్నికల్లోనూ పోటీ చేయలేదని వివరించింది. 334 పేరుకు మాత్రమే పార్టీలని, వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని ఈసీ వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలను ఈసీగుర్తించిందని చెప్పకొచ్చింది. తాజాచర్యతో ఆసంఖ్య 2,520కితగ్గిందని తెలిపారు. ఎన్నికల సంఘం వద్ద ఉన్న సమాచారం ప్రకారం.ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా.. 67 ప్రాంతీయ రాజకీయపార్టీలుగా కొనసాగుతున్నాయని ఈసీ స్పష్టం చేసింది.

## ఆలయ పూజారి ఫిర్యాదు.. ఇద్దరు బీజేపీ ఎంపీపై కేసు




రాంచీ: బీజేపీ ఎంపీలు మనోజ్ తివారీ, నిశికాంత్ దూబేలకు ఊహించని షాక్ తగిలింది. ఆలయంలో పూజలు జరుగుతున్న వేళ ఆంక్షలు ఉన్నప్పటికీ.. ఎంపీలు ఇద్దరూ నిర్లక్ష్యంగా ఆలయంలోకి ప్రవేశించారు. ఈ నేపథ్యంలో ఆలయ పూజరి.. ఎంపీ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ ఘటన జార?ండ్‌లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. శ్రావణమాసం నేపథ్యంలో బీజేపీ ఎంపీలు మనోజ్ తివారీ, నిశికాంత్ దూబే ఆగస్టు రెండో తేదీన దేవ్‌గఢ్‌లోని బాబా వైద్యనాథ్ ఆలయానికి వెళ్లారు. ఈ సమయం లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో.. ఆలయంలోకి వీఐపీ, వీవీఐపీల ప్రవేశాలను నిలిపివేశారు. కానీ, బీజేపీ ఎంపీలు ఇద్దరు మాత్రం ఇవేవీ లెక్క చేయలేదు. భద్రతా సిబ్బంది అడ్డు చెప్పిన ప్పటికీ.. లెక్కచేయ కుండా ఆలయంలోకి ప్రవేశించి పూజలు చేశారు. ఏకంగా గర్భగుడిలోకి ప్రేవేశించి పూజలు జరిపారు. వారి ప్రవర్తనతో గుడిలో ఉన్న పూజారులు సైతం ఖంగుతిన్నారు. ఈ క్రమంలో ఎంపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆలయ పూజారి కార్తీక్‌నాథ్ ఠాకూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో భాగంగా.. ఎంపీలు బలవంతంగా ప్రవేశించ డం, భద్రతా సిబ్బందితో వాదనకు దిగినట్లు తెలిపారు. మత సంప్రదాయం, మనోభావా లను దెబ్బతీసినట్టు చెప్పుకొచ్చారు. ఆగస్టు 2న రాత్రి 8.45 నుండి రాత్రి 9 గంటల ఈ ఘటన జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలోని భక్తులు భయాందోళనకు గురయ్యారని, తొక్కిసలాట వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. దీంతో ఎంపీలు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రాంచీ పోలీసులు వెల్లడించారు.



## తెలంగాణలో రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఎన్టీపీసీ సిద్ధం


హైదరాబాద్,ఆగస్టు,09: తెలంగాణలో రూ. 80వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఈ టీమ్ వివరించింది. ఫ్లోటింగ్‌సోలార్ ప్లాంట్ ద్వారా 6700 మెగావాట్ల ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించింది. సోలార్,పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖత తెలిపింది. రాష్ట్రంలో 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి అవకాశం ఉందని సీఎంకు ఎన్టీపీసీ బృందం తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## రాఖీ పండుగ ఎఫెక్ట్.. పలు చోట్ల ట్రాఫిక్ జామ్



హైదరాబాద్,ఆగస్టు,09:రాఖీ పౌర్ణమి పండగను స్వగ్రామాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగర వాసులు పెద్ద ఎత్తున బయలుదేరడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. పండగ రద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత తీవ్రంగా మారింది. ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా పూర్తిగా నిండిపోయాయి. ఫలితంగా, కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులుగా నిలిచి, ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతున్న పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద కూడా ఇదే తరహా పరిస్థితి ఏర్పడింది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది.

## గోవాలో హైదరాబాద్ జంటపై దాడి...



హైదరాబాద్,ఆగస్టు,09: గోవాలో టూరిస్ట్‌లపై అప్పుడప్పుడు దాడులు జరుగుతున్నాయి. కానీ అక్కడి ప్రభుత్వం మాత్రం దాడులను కట్టడి చేయడంలో విఫలం అవుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఓ జంటపై గోవాలో దాడి జరిగింది. వివరాల్లోకి వెళితే.. సెలవులు రావడంతో గోవాకు వెళ్లిన హైదరాబాద్‌కి చెందిన దంపతులు పనాజీ బస్‌స్టాండ్ సమీపంలో ఒక బైక్‌నుఅద్దెకు తీసుకున్నారు. అనంతరం బైక్ తిరిగి ఇవ్వడానికి వెళ్లినప్పుడు అదనంగా రూ. 200 చెల్లించాలని నిర్వాహకులు డిమాండ్ చేశారు. అదనంగా ఎందుకు చెల్లించాలని నిర్వాహకులతో జంట వాగ్వాదానికి దిగింది. వాగ్వాదం కాస్త పెరగడంతో ఘర్షణకు దారితీసింది. నిర్వాహకులు జంటపై దాడికి దిగారు. ఈ ఘటనలో భర్త తలకు గాయాలు కాగా.. గర్భిణి అయిన భార్య ముఖం తీవ్రంగా వాపు వచ్చింది. వెంటనే వారిని గోవా మెడికల్ కాలేజీ (జీఎంసీ)కి తరలించారు. ఈ ఘటనపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై తన భార్యపై కొంత మంది వ్యక్తులు దాడి చేశారని కంప్లైంట్ ఇచ్చారు. గర్భవతి అయిన తన భార్యపై కూడా దాడి చేశారని, ఆమె చెంపపై వాపు వచ్చిందని ఈ విషయాలను ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, గతంలోనూ అద్దె బైక్ ఛార్జీల విషయంలో ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి.

# అంబరాన్ని అంటిన ఆదివాసీ దినోత్సవ సంబురాలు



**బయ్యారం,మహనది న్యూస్,ఆగస్టు 19:** మండలంలోని గంధంపల్లి ,కొత్తపేట,బయ్యారం గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి బిడ్డలు కొమరం భీం విగ్రహానికి పూలమాలలు సత్కరించి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల అంటేనే కల్మషం లేని నవ్వు వారి సొంతం.. ఎవరికీ హాని తలపెట్టకూడదన్న స్వభావం వారి నైజం. పచ్చని చెట్లను ప్రేమిస్తూ.. వన్య ప్రాణులను లాలిస్తూ.. అడవితల్లి ఒడిలో సేదదీరుతారు. మౌలిక సదుపాయాలు లేకున్నా ప్రకృతి ప్రసాదించే వనరులు వినియోగించుకుంటూ జీవనం సాగిస్తుంటారు. పెరుగుతున్న ప్రపంచీకరణతో వారి సంస్కృతి దెబ్బతింటోంది. దీనిపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 9న యు ఎన్ ఓ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని, భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో గిరిజన ప్రజలు నివసిస్తున్నారు. వారి జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ఆచారాలు, దుస్తులు మొదలైనవి ఇతర వ్యక్తుల నుండి భిన్నంగా ఉంటాయి. సమాజంలోని ప్రధాన స్రవంతి నుండి తొలగించబడిన కారణంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రజలు ఇప్పటికీ చాలా వెనుకబడి ఉన్నారు. ఏదేమైనా, సమాజంలోని ప్రధాన స్రవంతితో వారిని కలపడానికి, ముందుకు సాగడానికి వివిధ రకాల ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వేతర కార్యక్రమాలు దేశవ్యాప్తంగానూ... ప్రపంచమంతా అమలు చేస్తున్నారు.మనదేశ విషయానికి వస్తే.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజంలోని ప్రజలు ఎంతో దోహదపడ్డారు. బిర్సా ముండా జార?ండ్, చోటనాగ్పూర్ ప్రాంతంలోనూ, అలాగే విశాఖ జిల్లా మన్యం ప్రజలు, తెలంగాణలో ఆదిలాబాద్, ఖమ్మం ఏజన్సీ ఏరియాలు, ఇంకా వివిధ ప్రాంతాల గిరిజన ప్రజలు మన స్వాతంత్రో ద్యమంలో చెప్పుకోదగ్గ పాత్ర పోషించారు. గిరిజన సమాజాన్ని ఉద్ధరించడం, వారి సంస్కృతి అదేవిధంగా, వారి గౌరవాన్ని కాపాడటమే కాకుండా గిరిజన తెగలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీని అంతర్జాతీయ గిరిజన దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ రోజున, ఐక్యరాజ్యసమితి, అనేక దేశాల ప్రభుత్వ సంస్థలు, అలాగే గిరిజన సంఘాల ప్రజలు, గిరిజన సంస్థలు ప్రపంచవ్యాప్తంగా సామూహిక వేడుకలను నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమాలలో, వివిధ చర్చలు, సమావేశాలతో పాటూ పలు రకాల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

**ఈ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు..?**

ప్రపంచంలోని 90 కి పైగా దేశాలలో గిరిజన ప్రజలు నివసిస్తున్నారు. ప్రపంచంలోని గిరిజన జనాభా దాదాపు 37 కోట్లపై చిలుకు, ఇందులో దాదాపు 5వేల విభిన్న గిరిజన తెగలు ఉన్నాయి. వారికి సుమారు 7 వేల భాషలు ఉన్నాయి. అయినప్పటికీ, గిరిజన ప్రజలు తమ ఉనికిని, సంస్కృతిని, గౌరవాన్ని కాపాడటానికి పోరాడవలసి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని ఏరియాల్లో జాత్యహంకారం, వర్ణవివక్ష, సరళీకరణ వంటి అనేక కారణాల వల్ల, గిరిజన ప్రజలు తమ ఉనికిని, గౌరవాన్ని కాపాడుకోవడానికి కష్టపడుతున్నారు. జార?ండ్ మొత్తం జనాభాలో 28 శాతం గిరిజన సమాజానికి చెందిన ప్రజలు, వీరిలో సంతాల్, బంజారా, బిహెూర్, చెరో, గోండ్, హెూ, ఖోండ్, లోహ్రా, మాయి సహరియా, ముండా, ఒరావ్ మొదలైన 32 కంటే ఎక్కువ గిరిజన సమూహాల ప్రజలు ఉన్నారు.

**అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం ఎప్పుడు మొదలైందంటే..**

1994 లో అమెరికాలో మొదటిసారిగా గిరిజన దినోత్సవాన్ని జరుపుకున్నారు. అప్పటి నుండి, ప్రతి ఏటా ఆగస్టు 9వ తేదీని ప్రపంచవ్యాప్తంగా గిరిజన దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1994 లో. మొదటిసారిగా అంతర్జాతీయ ఆదివాసీ ప్రజల సంవత్సరంగా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ, 23 డిసెంబర్ 1994 లో 49/214 తీర్మానం ద్వారా, ప్రతి సంవత్సరం ఆగస్టు 9 ని అంతర్జాతీయ దినంగా ప్రకటించింది. దీని తరువాత, అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని మొదటిసారిగా 9 ఆగస్టు 1995 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు.



**ఆగస్టు 9వ తేదీనే ఎందుకు..?**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడంలో అమెరికాలోని గిరిజనులకు ముఖ్యమైన సహకారం ఉంది. కొలంబస్ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 12 న అమెరికా దేశాలలో జరుపుకుంటారు. కొలంబస్ వలస పాలన వ్యవస్థను ప్రోత్సహించారని ఆదివాసులు విశ్వసిస్తారు. దీంతో పెద్ద ఎత్తున మారణహెూమం జరిగిందని అక్కడి గిరిజనులు భావిస్తారు. అందువల్ల, కొలంబస్ డే కాకుండా, గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని గిరిజనులు డిమాండ్ చేశారు. అప్పుడు 1977 లో, జెనీవాలో అంతర్జాతీయ సమావేశం నిర్వహించారు. ఇక్కడ కొలంబస్ దినోత్సవానికి బదులుగా గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని డిమాండ్ తెరమీదకు గట్టిగా వచ్చింది. దీని తరువాత, పోరాటం కొనసాగింది. తరువాత ఆదివాసీ సంఘం 1989 నుండి అదేరోజు ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించింది.

దీనికి మరింత ప్రజా మద్దతు లభించింది. తరువాత అక్టోబర్ 12, 1992న, అమెరికా దేశాలలో కొలంబస్ డే స్థానంలో గిరిజన దినోత్స వాన్ని జరుపుకునే పద్ధతి ప్రారంభమైంది. తరువాత ఐక్యరాజ్యసమితి ఆదివాసీ సంఘం హక్కుల కోసం అంతర్జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది, దీని మొదటి సమావేశం 1982 ఆగస్టు 9 న జెనీవాలో జరిగింది. ఈ సమావేశం జ్ఞాపకార్థం, ఆగస్టు 9 తేదీని ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించారు. ఇక అప్పటి నుంచి ఆగస్టు 9వ తేదీ గిరిజన దినోత్సవంగా నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఆదివాసీ నాయకులు వర్స ప్రకాష్, కృష్ణ నాయకత్వంలో ఆదివాసి సంఘ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఆదివాసీ ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలి: డీఎస్పీ రవీంద్ర రెడ్డి




**మణుగూరు,మహానది న్యూస్,ఆగస్టు 09:**ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్నిపురస్కరించుకొని మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మణుగూరు డీఎస్పీ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు. హనుమాన్ ఆలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు,ఆదివాసీ నాయకులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డీవీ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం జరిగింది. సభలో మాట్లాడిన డీఎస్పీ రవీంద్ర రెడ్డి, భద్రాద్రి జిల్లా తెలంగాణలోనే ఆదివాసీ జిల్లాగా పేరు పొందిందని, ఇక్కడి ఆదివాసీ ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వారికి ప్రభుత్వం, జిల్లా పోలీస్‌శాఖ కలసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. గతంలో మారుమూల ప్రాంతాల్లో విద్య, వైద్యం, రవాణా వంటి సదుపాయాలను కల్పించినట్లు గుర్తుచేశారు.ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.సమావేశం అనంతరం సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మణుగూరు ఇన్స్పెక్టర్ పాటి నాగబాబు, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఇతర పోలీసు లు, ఆదివాసీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉత్తమ నటుడుగా డాక్టర్ పిసి ఆదిత్యకు అవార్డు






**హైదరాబాద్,మహానది న్యూస్, ఆగస్టు 9:** తెలుగు సినీ రంగంలో వినూత్న ప్రయోగాలు చేస్తూ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నిత్య ప్రయోగశీలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య వంతు అనే లఘు చిత్రంలో తెరపై కనిపించే ఏకైక పాత్రలో ప్రదర్శించిన నటన ప్రతిభను గుర్తించిన డెహ్రాడూన్ అంతర్జాతీయ చలనచిత్ర పురస్కారాలలో భాగంగా ఉత్తమ నటుడిగా డాక్టర్ పీసీ ఆదిత్యను ఎంపిక చేశారు. ఆదిత్యతో పాటు వంతు దర్శక నిర్మాత డాక్టర్ రావుల మోహన్ రెడ్డిని ఉత్తమ దర్శకుడుగా ఎంపిక చేశారు. ఇంకా ఈ చిత్రాన్ని అద్భుతంగా ఎడిటింగ్ చేసిన రాజేంద్ర బండారిని ఉత్తమఎడిటర్ గా ఎంపిక చేశారు. డెహ్రాడూన్ అంతర్జాతీయ సినీవేదికపై ఒకే చిత్రానికి మూడు అవార్డులు రావడం అరుదైన సంఘటనని అది మన తెలుగు వారికి దక్కడం మరింత గర్వకారణం అని పిసి ఆదిత్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. వంతు దర్శక నిర్మాత డాక్టర్ రావుల మోహన్ రెడ్డి స్పందిస్తూ తానుదర్శకుడుగా తొలి ప్రయత్నంగా నిర్మించిన వంతు లఘు చిత్రంలో తనగురువు ఆదిత్య అత్యంత సహజంగా ఒకే ఒక పాత్రలోనటించడం ఒక సాహసం అని అన్నారు. నేడు తనకు ఉత్తమ దర్శకుడు అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు.

## ఆత్మీయత.. అనుబంధానికి

# ప్రతీక రక్షాబంధన్

## -గవర్నర్ శ్రీ జిష్ణుదేవ వర్మ





**హైదరాబాద్, మహానది బ్యూరో,ఆగస్టు 08:**


ఆత్మీయతకు, అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రక్తసంబంధాన్ని, మనుషుల మధ్య మమతను గుర్తు చేసే పవిత్రమైన పండుగ రాఖీ పౌర్ణమి అని అభిప్రాయపడ్డారు. సోదర భావాన్ని పెంపొందించి, కుటుంబ వాతావరణన్ని కాపాడే పండుగ అని అభివర్ణించారు. శనివారం రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు విశ్వహిందూ పరిషత్ ,మాతృశక్తి, దుర్గావాహిని నాయకులు రాఖీ కట్టారు. మంగళ హారతులు ఇచ్చి దీవెనలు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ గారు విశ్వహిందూ పరిషత్ మహిళా నాయకులకు శుభాశీస్సులు అందజేశారు.

ధర్మకార్యంలో విజయం సాధించాలని దీవించారు. కులమతాలకు అతీతంగా సమస్త మానవాళికి సోదర తత్వాన్ని అందించే పండగ రాఖీ పౌర్ణమి అని గవర్నర్ గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం అయిన మాతృశక్తి రాష్ట్ర కన్వీనర్ పద్మశ్రీ, కో–కన్వీనర్లు శ్రీవాణి, లక్ష్మీ సరోజ, వాణి దేవి, దుర్గా వాహిని, రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి, రాష్ట్ర బాల సంస్కార ప్రముఖ్ శిరీష, మహంకాళి కన్వీనర్ భవానీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు చెక్కును

# అందజేసిన ఎమ్మెల్యే...




**వనపర్తి,మహానది న్యూస్,ఆగస్టు 09:**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి శాసనసభ్యులుహెూ తూడి మేఘారెడ్డి శనివారంహెూ ప్రభుత్వం తరఫున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూహెూ గత పదేళ్ల బీఆర్ ఎస్ పార్టీ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని ఆమే చెప్పారు.హెూకాంగ్రెస్ పార్టీహెూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్‌హెూ నాకు పిలిచి అందజేశార న్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుం దని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి విడత ఒక లక్ష బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతోహెూ ఆనందంగా ఉందని, ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈకార్యక్రమ ంలో సింగిల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి,హెూ మాజీఎంపీటీసీ విజయలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి,ఆగరం ప్రకాష్, రవి నాయక్,బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, ము న్నూరు జయకర్,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బాధితులకు భరోసా

ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో కర్ణాటకకు చెందిన జనతాదళ్(సెక్యులర్) పార్టీ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను శుక్రవారం దోషిగా నిర్ధారించిన కోర్టు, మర్నాడు శనివారం శిక్ష ఖరారు చేసింది. ముద్దాయికి యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే, వారిని మనుషులుగా కూడా చూడకుండా కనీస హక్కులు నిరాకరించే మనుస్మృతి, సనాతన ధర్మ వేత్తలు స్వైర విహారం చేస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపుతుంది. కాగా ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. తతిమ్మా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలి కేసు నమోదైంది. నిరుడు సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊసలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోలను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించగా, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం.. అన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమారస్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. అత్యాచార బాధితురాలిని అపహరించిన కేసు ప్రజ్వల్ తల్లి భవానీపైనా, లైంగిక వేధింపుల ఆరోపణల కేసు ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీ తరచూ 'బేటీ బచావో, బేటీ పఢావో' అని నినదిస్తూ ఉంటారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రం స్పందించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచికాని, ఆయన పార్టీ బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మోడీ, బిజెపి మద్దతిచ్చినట్లు భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి.

# గిరిజనుల సేవే నా ప్రథమ కర్తవ్యం



## -కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం,మహానది న్యూస్,ఆగస్టు 09:** గిరిజనులకు సేవ చేసేఅవకాశం రావడం పట్ల సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ వారు అటవీ సంపదను దోచుకునే ప్రయత్నాలు చేసినప్పుడు, ఆదివాసి మహనీయు లు వాటిని అడ్డుకొని అడవులను కాపాడినందువల్ల ఈరోజు గిరిజనులు అటవీ ఫలాలను సేకరించి జీవనోపాధి పొందుతున్నారని ఆయన



గుర్తుచేశారు.గిరిజన రైతులు తమ భూముల్లో ఆర్గానిక్ పంటలు వేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని సూచించారు. పీఎం జెన్ జీవన్ పథకం ద్వారా 90% సబ్సిడీతో చేపల చెరువులు, పండ్ల చెట్లు, మునగ తోటలు, ఆయిల్ పామ్ తోటలు, మేకల పెంపకం వంటి పథకాల ద్వారా ఆదాయం



పెంచుకోవచ్చని వివరించారు. ఎంఎస్‌ఎంఈ యూనిట్ పథకం ద్వారా మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న గిరిజన మహిళలను ప్రధానమంత్రి మన్ కి బాత్‌లో ప్రశంసించడం ద్వారా మన జిల్లా పేరు అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని అన్నారు. అలాగే, నాయకుడు దేవరల మాస్కులు 150 ఢిల్లీకి పంపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, మన సాంస్కృతిక వారసత్వం దేశ రాజధానిలో ప్రతిధ్వనిస్తోందని తెలిపారు. క్రీడల్లో మన గిరిజన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని, క్రికెట్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్‌లలో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. గిరిజన యువతకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, అందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మారుమూల గిరిజన ప్రాంతాల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించి, సుమారు 6,000 మందికి ఆధార్ కార్డులు అందించామన్నారు. పీసాచట్టం, ఆర్ఓఎఫ్ఆర్ పథకాలను పకడ్బందీగా అమలు చేసి గిరిజ నులహక్కులను కాపాడతామని హామీ ఇచ్చారు. ఇందిరాసౌర జలవిద్యు త్ పథకంద్వారాప్రతి గిరిజన కుటుంబానికి సబ్సిడీతో మోటార్ బోర్లు అందిస్తామని తెలిపారు. మామూలు పంటలతో పాటుపట్టు పరిశ్రమ, పుట్టగొడుగుల వంటి వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధితో పాటుమరికొంత మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. విద్య,వై ద్యం,వ్యవసాయం రంగాలలో అన్ని సౌకర్యాలు కల్పించేం దుకు ప్రయ త్నిస్తామని,గిరిజనులు అందుకు అవకాశాలను సద్వి ని యోగం చేసుకో వాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు.



# పైలట్ల మీద నెపం వేసే ప్రయత్నం?



జూన్ 11న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఎ.ఐ-171 కూలిపోయిన ఘోర విషాదాంతంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎ.ఎ.ఐ.బి) నిర్వహించిన విచారణ ప్రాథమిక నివేదికను జులై 11 అర్ధరాత్రి వెల్లడించింది. ప్రాథమిక నివేదిక ప్రమాద దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ అందుబాటులో ఉన్న వాస్తవాలను వెల్లడించాలేతప్ప తుది నిర్ణయాన్ని ప్రకటించకూడదు. ప్రమాద ఘటనకు సంబంధించి మీడియాలో సహజంగా చలామణీ అయ్యే ఊహాగానాలు, కుట్ర సిద్ధాంతాలను వాస్తవాల ఆధారంగా నిలవరించడం ప్రాథమిక నివేదిక లక్ష్యంగా ఉంటుంది. కానీ అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై వెలువరించిన ప్రాథమిక నివేదిక తనకు అందుబాటులో ఉన్న కీలకమైన సమాచారాన్ని తొక్కి పట్టి ప్రమాదానికి ఫలనా కారణం అయివుండవచ్చుని భావించేలా కొద్దిపాటి సమాచారాన్ని మాత్రమే వెల్లడించింది. సరికొత్త ఊహాగానాలకు తెరలేపింది. కీలకమైన అనేక ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలి ఉన్నాయి. విమాన ప్రమాదానికి పైలట్ల తప్పిదం కారణమై ఉండొచ్చని అనుమానాలు రేకెత్తే రీతిలో ప్రాథమిక నివేదిక వివరాలు వెల్లడించడం అత్యంత దురదృష్టకరం, గర్హనీయం. ప్రమాదంలో ఇద్దరు పైలట్లు మరణించిన నేపథ్యంలో వాళ్ళుఎలాగూ తమ వాదన వినిపించలేరు కాబట్టి నెపం వారి మీదకి నెట్టి పైలట్లను బలిపశువులు చెయ్యాలనేఉద్దేశం కనబడుతుంది ఈ ప్రాథమిక నివేదికలో. ప్రమాదానికిగల ఇతరత్రా అవకాశాలు అన్నీ నిర్దిష్టంగా కాదని తేలితే తప్ప పైలట్‌లను బాధ్యులుగా భావించలేం. కానీ ప్రాథమిక నివేదిక ఈ పని సమర్ధవంతంగా చేయలేదు.

తక్షణ కారణం: విమాన ప్రమాదానికి రెండు ఇంజన్ల వైఫల్యమే కారణమని ఎ.ఎ.ఐ.బి. ప్రాథమిక నివేదిక వెల్లడించింది. కానీ ఒకేసారి రెండు ఇంజన్లు విఫలం అవడం అనేది బహు అరుదైన సందర్భం. అదీగాక అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి విమానం గాల్లోకి ఎగిరి కూలిపోయేంత వరకు అందుబాటులో ఉన్న వీడియోలు చూస్తుంటే ఎ.ఎ.ఐ.బి చెబుతున్న రెండు ఇంజన్ల వైఫల్యం కారణం కాదనిపిస్తుంది.ప్రమాదం సంభవించడానికి ముందు క్షణాల్లో ఫ్యూజ్‌లేజ్ కింద ఉన్న 'రామ్ ఎయిర్ టర్బైన్'ను పనిలో పెట్టడం స్పష్టంగా కనబడుతుంది. కాబట్టి 'పవర్ వైఫల్యం గానీ, ఎలక్ట్రికల్ వైఫల్యంగానీ ప్రమాదానికి కారణం కావచ్చు అనిపిస్తుంది. 'ఫ్లాప్'లు పని చెయ్యడం, ఇంధన కల్తీ లేదన్న అంశాలను ప్రాథమిక నివేదిక కూడా నిర్ధారిస్తుంది కాబట్టి ఇవి కూడా ప్రమాద కారణాలు కావని స్పష్టం అవుతున్నది. విమానం గాల్లోకి లేచిన (టేకాఫ్) కొద్ది క్షణాలకే రెండు ఇంజన్లూ పని చెయ్యకుండా పోయాయని ప్రాథమిక నివేదిక వెల్లడించింది. విమానంలోని రెండు ఇంధన స్విచ్‌లు అకస్మాత్తుగా 'రన్' నుండి 'కటాఫ్'కు మారిపోయాయని నివేదికలో వివరించారు (ఈ 'మారిపోయాయి' అనే పదం చాలా చిత్రమైనది).

ఇదిలా ఉంచితే అసలు పైలట్, కో-పైలట్‌ల మధ్య నడిచిన సంభాషణ అంతా రికార్డయి ఉంటుంది. కాబట్టి 'స్విచ్ కట్టేశావా' 'నేను కట్టేయలేదు' అన్న ప్రశ్నలకు ముందూ, తర్వాత వారిద్దరి మధ్యన సాగిన సంభాషణ మొత్తాన్ని ఎ.ఎ.ఐ.బి. నివేదిక ఎందుకు పొందుపరచలేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. విమాన ప్రమాద సంఘటనల సందర్భంగా పైలట్, కో-పైలట్‌ల మధ్య సాగిన సంభాషణలను రికార్డర్ నుండి విని పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ప్రాథమిక నివేదికలో రాత పూర్వకంగా పొందు పరుస్తారు. కానీ ఎ.ఎ.ఐ.బి ఆ పని చెయ్యలేదు. నిజంగానే ఈ ప్రమాదానికి పైలట్లు బాధ్యులై ఉంటే పౌర విమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ అన్ని భారతీయ విమానాల 'ఇంధన స్విచ్'ల తనిఖీ కోసం ఎందుకు ఆదేశించినట్లు? బోయింగ్ విమానాలు నడుపుతున్న దక్షిణ కొరియా, జపాన్, ఇతిహాద్ విమానయాన సంస్థలు కూడా ఇదే విధమైన తనిఖీలకు ఎందుకు ఆదేశించినట్లు? అహ్మదాబాద్‌లో విమానం నేల కూలడానికి ముందున్న చివరి సెకను వరకు జరిగిన ప్రధాన ఘటనలన్నింటినీ పేర్కొన్న ఎఎఐబి ప్రాథమిక నివేదిక ఇతర ముఖ్యాంశాలను ఎందుకు విస్మరించినట్లు?

విమానం 'టేకాఫ్' తీసుకునే సమయంలో పైలట్లు చేపట్టే అనేకానేక పనుల మధ్య రెండు ఇంధన స్విచ్‌లను ఒకదాని వెంట ఒకటిగా కేవలం 'ఒక్క సెకను'లో 'రన్' నుండి 'కటాఫ్'కి మార్చడం అసాధ్యం అని అనుభవజ్ఞులైన విమానయాన భద్రతా నిపుణుల నొక్కి చెబుతున్నారు. ఇంజన్‌లకు ఇంధన సరఫరా ఖచ్చితంగా ఏ సమయంలో ఆగిపోయింది అని ఫ్లైట్ రికార్డర్'లో నమోదైన అంశాన్ని ఎఎఐబి ప్రాథమిక నివేదికలో వెల్లడించలేదు. కానీ ఇంధన స్విచ్‌లు 'కటాఫ్' అయ్యాయని మాత్రం పేర్కొన్నది, అది కూడా ఏ సమయానికి అనేది బయట పెట్టలేదు. అలాగే 'రామ్ ఎయిర్ టర్బైన్‌లను ఎప్పుడు పనిలో పెట్టారనే అంశం గురించి ప్రాథమిక నివేదికలో పేర్కొనకపోవడం సందేహాలకు తావిస్తున్నది. విమానం 'టేకాఫ్' అయిన వెంటనే 'రామ్ ఎయిర్ టర్బైన్‌లు పనిచెయ్యడం ప్రారంభించాయని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు కానీ ఇవి ఆటోమేటిక్‌గా పని చేశాయా లేక పైలట్‌లు అవి పనిచేసేలా చేశారా అన్నది నివేదికలో వివరించలేదు. ఇది స్పష్టమయితే విమాన ప్రమాదం ఇంధన కారణంగా జరిగిందా లేక ఎలక్ట్రికల్ వైఫల్యం కారణంగా జరిగిందా అనే విషయమై స్పష్టత వచ్చేది. చాలా మీడియా సంస్థలు "ఊపందడం లేదు', 'పైకి లేవడం లేదు', 'నేలకిజారిపోతున్నాం' అని పైలట్లు ఒకరితో మరొకరు అనుకున్నారని వెల్లడించాయి. ఇది ఖచ్చితంగా ఎఎఐబి ప్రాథమిక నివేదికలోని సమాచారమే. కావాలని ఎవరో ముందుగా మీడియాకు 'లీకు' చేశారు. ప్రాథమిక నివేదిక ఇంత దాగుడుమూతల వ్యవహారంగా సాగడం ప్రాథమిక నివేదిక విశ్వసనీయతను దెబ్బతీస్తున్నది. ప్రత్యామ్నాయ వివరణలు: అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా 171 విమానం కూలిపోవడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉండి ఉండొచ్చు. బోయింగ్ సంస్థకు చెందిన ఈ 787-8 తరహా విమానాల తయారీలో లోపం, వీటి పని తీరులో లోపాలు ఈ విమానాలకు జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ అందించే జన్‌ఎక్స్-1బి ఇంజన్‌లో లోపాలు ఈ మూడు అంశాల గురించి ప్రాథమిక నివేదికలో ఎలాంటివిచారణ చేపట్టిన దాఖలా లేదు. జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ తయారు చేసే బోయింగ్ విమాన ఇంజన్లలోని ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్‌లో అమర్చే ఎంఎన్-4 మైక్రో ప్రాసెసర్లతో సమస్యలున్నాయని అనుభవజ్ఞులైన పైలట్లు అనేకమంది చెబుతున్నారు. ఇది ఇంజన్‌లో మెదడులా పనిచేస్తుంది. పైలట్ల ప్రమేయం లేకుండా ఆటోమేటిగ్గా అనేక పనులు చేయడంలో కీలకంగా ఉంటుంది. అమెరికా రక్షణ నియంత్రణా సంస్థ అయిన ఫెడరల్ పౌర విమానయాన సంస్థ (ఎఫ్ఎఎ) బోయింగ్ జనరల్ ఎలక్ట్రిక్ (జిఇ) సంస్థలు బోయింగ్ విమాన ఇంజన్లలో వినియోగించే ఎంఎన్-4 ప్రాసెసర్లు సమస్యాత్మకంగా ఉన్నాయి కాబట్టి వీటిని మార్చమని 2021లోనే ఆదేశాలిచ్చింది. బోయింగ్ జిఇ సంస్థలు ఇంజన్లలో ఈ మార్పు చేసిందీ లేనిదీ నిర్ధారించలేదు. ప్రమాదం సంభవించడానికి ఇది ఒక కారణం కావొచ్చు. ఇక రెండో కారణం విషయానికి వస్తే గ్రౌండ్ ఎయిర్ సెన్సార్లు, విమాన చక్రాల మీద బరువు తెలిపే సెన్సార్లు, ఇతరత్రా అనేక కంట్రోల్ వ్యవస్థలు డిజిటల్ ఇంజన్ కంట్రోల్ వ్యవస్థతో పూర్తిగా అనుసంధానించబడి ఉంటాయి. ఇది ఇంజన్ స్వతంత్రంగా పనిచేసేందుకు తోడ్పడుతుంది.

విమానం గాల్లోకి లేవగానే ఈ సెన్సార్లు 'గ్రౌండ్' నుండి 'ఎయిర్'కి మారాయి. అయితే రెండు సెకన్ల తర్వాత ఇంధన స్విచ్‌లు 'రన్' నుండి 'డిజిటల్ ఇంజన్ కంట్రోల్' వ్యవస్థకు తప్పుడు సంకేతాలు వెళ్లి విమానం గాల్లోకి ఎగిరినా ఇంకా గ్రౌండ్ మీదే ఉన్నట్లు పరిగణించి ఆటోమేటిగ్గా ఇంజన్లకు ఇంధన సరఫరా జరగకుండా ఆపేసి ఉండాలి. కాబట్టి ప్రాథమిక నివేదిక కాక్‌పిట్‌లో ఇంధన స్విచ్‌లు రన్ నుండి కటాఫ్‌కి మారిపోయాయన్న ఒక్క అంశం మీదనే కాకుండా ఫ్లైట్ రికార్డర్‌లో నమోదైన పూర్తి సమాచారాన్ని నివేదిక వెల్లడించి ఉంటే ప్రమాదానికి గల కారణాలు పక్కాగా తెలిసి ఉండేది.

# ఆంక్షలకు భయపడితే రూ.96 వేల కోట్ల భారం..!

అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని మొదలు పెట్టినప్పుడు.. ఉద్యోగాలను, తయారీని తిరిగి తమ దేశానికి తీసుకు రావడం, వాణిజ్య లోటును తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న అమెరికా కంపెనీలకు మరింత పారదర్శక వాతావరణాన్ని సృష్టించడం తన లక్ష్యమని చెప్పారు.అయితే, నెలల తరబడి చర్చల తర్వాత అమెరికా డిమాండ్లను నెరవేర్చేందుకు చాలా దేశాలు నిరాకరించడంతో, ఆయన వ్యూహం కఠినాత్మకంగా మారింది.అమెరికా కంపెనీలు చాలాకాలంగా వివిధ దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.ట్రంప్ తన తొలి పదవీ కాలంలో చైనా ఎగుమతులపై సుంకాలను విధించినప్పుడు, బీజింగ్‌లో ఉన్న అమెరికా కంపెనీలు తమపై పడే ప్రభావాన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడ్డాయి.భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరకపోవడంతో అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అలాగే రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటే అదనంగా పెనాల్టీలు విధిస్తామని, వెంటనే రష్యా ఆయిల్ కొనుగోలు ఆపేయాలని హెచ్చరించారు. అయితే, రష్యా నుంచి తక్కువ ధరకే ఆయిల్ కొంటున్న భారత్ ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భయపడి ఆపేస్తే భారీగా భారం మోయాల్సి వస్తుంది. ప్రతి ఏడాది రూ.96 వేల కోట్ల వరకు భారం పడుతుందిభారత్ నుంచి తమ దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు, అదనంగా జరిమానాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలను అమలులోకి తీసుకొచ్చారు. అయితే, అదనంగా విధించే పెనాల్టీలపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపకపోతే భారీగా పెనాల్టీలు తప్పవని ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భారత్ భయపడి రష్యా చమురు దిగుమతులను తగ్గించుకున్నట్లయితే భారీగా భారం మోయాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. రష్యా చమురు దిగుమతులను తగ్గిస్తే ఇండియాపై ప్రతిసంవత్సరం 9-11 బిలియన్ డాలర్ల మేర అంటే సుమారు రూ.78000-96000 కోట్ల వరకు భారం పడవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు, దిగుమతిదారుగా భారత్ ఉంది. 2022లో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. ఈ క్రమంలో చమురు ఎగుమతులు పెంచుకునేందుకు రష్యా రాయితీలు ప్రకటించింది. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్న భారత్ రాయితీ ధరలకే రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుని గణనీయంగా లబ్ధి పొందింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా చమురు వాటా 0.2 శాతం కంటే తక్కువే. కానీ, ఇప్పుడు అది 35-40 శాతానికి పెరిగింది. ఫలితంగా భారత దిగుమతి భారత్ గణనీయంగా తగ్గింది. రిటైల్ ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండేందుకు దోహదపడింది. రష్యా నుంచి దిగుమతి అయిన రాయితీ క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి, ఆ దేశంపై ఆంక్షలు విధించిన దేశాలకు భారత్ ఎగుమతి చేసింది. ఈ ద్విముఖ వ్యూహంతో భారత్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభం పొందాయి. అయితే, ఇప్పుడు భారత వస్తువులపై 25 శాతం టారిఫ్ విధిస్తామని అమెరికా ప్రకటించింది. రష్యా ఆయిల్, ఆయుధాలు కొంటే అదనంగా పెనాల్టీలు వేస్తామని హెచ్చరించింది. ఈ 25శాతం సుంకాలు ఇప్పటికే నోటిఫై చేసింది. కానీ, పెనాల్టీల పై స్పష్టత లేదు. రష్యా చమురు నుంచి ఉత్పత్తి చేసే వాటి దిగుమతులపై 2026, జనవరి నుంచి యూరోపియన్ యూనియన్ నిషేధం విధించింది. ఈ నిర్ణయం భారత ఆయిల్ సంస్థలకు ఇబ్బందులు రెట్టింపు చేస్తుంది.గత సంవత్సరం ముడి చమురు దిగుమతులపై భారత్ 137 బిలియన్ డాలర్ల మేర ఖర్చు చేసింది. భారత్‌లోకి రోజుకు1.7-2 మిలియన్ బ్యారెళ్ల రష్యా ఆయిల్ దిగుమతి అయింది. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా వాటానే 50 శాతంకంటే ఎక్కువ. అయితే రష్యా చమురు దిగ్గజం రాస్ నెస్టుకు చెందిన నయారాపై ఐరోపా సమాఖ్య ఆంక్షలు విధించింది. ప్రస్తుతంఐరోపాకు అతిపెద్ద ఆయిల్ ఎక్స్‌పోర్టర్‌గా రిలయన్స్ ఉంది. 2024లో చూసుకుంటే రోజుకు సగటున 2లక్షల బ్యారెళ్లు, 2025 లోఇప్పటి వరకురోజుకు 1,85,000 బ్యారెళ్లను ఎగుమతి చేసింది.రష్యాచమురుతో రెండేళ్లలో రిలయన్స్ భారీగామార్జిన్లను పెంచుకుంది. అయితే, తాజా ఆంక్షలతో ఇతర మార్కెట్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.మరో వైపు ఆసియా దేశాలతో అమెరికా జరుపుతున్న చర్చలలో ట్రాన్స్‌షిప్పింగ్ అనేది అతిపెద్ద అంశంగా ఉంది.వియత్నాం దిగుమతులు 20 శాతం అమెరికా లెవీని ఎదుర్కొంటుండగా, ట్రాన్స్‌షిప్డ్ గూడ్స్ అయితే 40 శాతం చెల్లించా ల్సి వస్తుందని ట్రంప్ చెబుతున్నారు. సెమీకండక్టర్లు వంటివాటి తయారీకి కూడా ఇదిచాలా కష్టం. ఎందుకంటే, ప్రపంచ చిప్‌లలో సగానికి పైగా, ముఖ్యంగా అధునాతనమైన వాటిలో ఎక్కువ భాగం తైవాన్ నుంచే వస్తున్నాయి. వీటికి ప్రస్తుతం 20 శాతంటారిఫ్‌ను చెల్లించాలి. ఇప్పుడు ఈబే వంటి అమెరికన్ సైట్లు కూడా ఈ మినహాయింపును కోల్పోయాయి. దీంతో, అమెరికా కస్టమర్లు కొనుగోలు చేసే సెకండ్ హ్యాండ్, వింటేజ్, చేతితో తయారు చేసిన వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నాయి. అమెరికన్ల కోసం ఈ టారిఫ్‌లతో బ్యాటింగ్ చేస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.కానీ, ప్రపంచీకరణ అయిన ఈ సమాజంలో అమెరికా కంపెనీలు, వినియోగదారులు కూడా బాధితులు అవ్వొచ్చు. ఈ విషయంలో ఎంతో అనిశ్చితి ఉంది.

# నేత్రదానం మహాదానం

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక్

కమాన్‌పూర్: రామగిరి మండలం కల్వచర్ల గ్రామవాసి జాపతి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు తన యొక్క నేత్రాలను దానం చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదశాయ ఫౌండేషన్ సహకారంతో సేకరించి హైదరాబాద్ లోనిఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కి పంపడం జరిగింది దానికి సంబంధించిన ప్రశంసా పత్రం, జ్ఞాపికను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక్ మాట్లాడుతూ కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి, వాటిని కాల్చివేయడం లేదా చనిపోయిన తర్వాత వాటిని పాతిపెట్టడం ద్వారా మనం దానిని వృధా చేయకూడదు. లక్షలాది మంది భారతీయులు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు,నేత్రదానం ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. కంటిలోని దెబ్బతిన్న కార్నియాను ఆరోగ్యకరమైన కార్నియాతో భర్తీ చేయడం ద్వారా కార్నియల్ అంధత్వంను తగ్గించవచ్చు.ఇది నేత్రదానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.ఒకరికి దృష్టిని బహుమతిగా ఇవ్వడం ఎంతో గౌరవప్రదమైన విషయంఅని అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్నా జాపతి రాజయ్య కుమారులు శ్రీనివాస్, శేఖర్ కూతురు రమ మరియు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు



కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌జోనల్ చైర్మన్ సాదులవెంకటేశ్వర్లు,డైరెక్టర్,మాజీ జడ్పీటీసీగంట వెంకటరమణ రెడ్డి, మేకల మారుతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# శాతవాహనలో నాక్ గుర్తింపు కొరకు సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక పై వర్క్ షాప్



కరీంనగర్:శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో నాక్ గుర్తింపు లో భాగంగా నాక్ సంచాలకులు డా. శ్రీరంగ ప్రసాద్ అధ్యక్షతన కార్యశాలను నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించాలంటే జాతీయస్థాయి నాక్ గుర్తింపు అవసరమని దీనివల్ల విశ్వవిద్యాలయ నాణ్యత పెరుగుతుందని అధ్యాపకులు మరింత పరిశోధన చేయడానికి తోడ్పడుతుందని ఈ కార్యశాల మరింత ఉపయోగకరంగా మార్చుకోవాలని అధ్యాపకులకు సూచనలిచ్చారు. కీలక ఉపన్యాసకులుగా విచ్చేసిన మౌలానా ఆజాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అభ్యాస ఆచార్యులు డాక్టర్ రమ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సంస్థాగతమైన అభివృద్ధికై ప్రణాళికలు వేసుకోవాలని వాటి కొరకు కావలసిన మౌలిక విషయాలు నేర్చుకోవాలని, అభివృద్ధిపరమైన, దీర్ఘకాలిక లక్ష్యాలను ఉద్దేశాలను ద్యేయాలను ఏర్పాటు చేసుకోవాలని, సంపూర్ణ విద్య కొరకు పాటుపడాలని నాక్ గుర్తింపుకై ఒక స్పష్టమైన ముందుచూపు ఏర్పాటు చేసుకొని స్థిరమైన అభివృద్ధి కొరకు పాటుపడాలని దీనికై అధ్యాపకులు చాలా శ్రమించాలని అన్నారు.మరొక కీలకఉపన్యాసకులుగా ఉస్మానియా రిటైర్డ్ ఆచార్యులు లక్ష్మీపతిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు ఒక ఖచ్చితమైన దృక్పథంతో ప్రమాణాలతో, ప్రపంచ కీర్తి కొరకు, విద్య నైపుణ్యాలకై సృజనాత్మకతతో నాయకత్వ లక్షణాలను చదువు ద్వారా విద్యార్థులకు పంపిణీ చేయడంతో పాటు మంచి విద్యార్థులను తయారు చేసుకోవడం కొరకు పాటుపడాలని నాణ్యమైన విలువలతో కూడిన పరిశోధనల కొరకు వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో ముందుకు సాగితేనేనాక్ గుర్తింపు వస్తుందని,మంచి పరిశోధన శాలలు, గ్రంథాలయాలు, నైపుణ్యవంతమైన అధ్యాపకులను తయారు చేసుకోవాలని ఎల్లప్పుడూ నవీకరణతో ముందుకు సాగాలని అన్నారు. విశ్వవిద్యాలయ నాక్ సంచాలకులు డా. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఒకరోజు కార్యశాలను మరింత ఉపయోగకరంగా మార్చుకోవాలని అధ్యాపకులు నైపుణ్యాలు, అభ్యాసాలను పెంచుకోవాలని ఉద్దేశంతోఏర్పాటు చేశామని ఈ వనరులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యాశాలకు విశ్వవిద్యాలయానికి (మెంటర్స్) గురువులుగా పనిచేస్తున్న ఉస్మానియా ఆచార్యులు వీర సోమయ్య, విష్ణువర్ధన్ రెడ్డి ఓఎస్డి టు వైస్ ఛాన్సర్ డా. హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, వివిధకళాశాలల ప్రిన్సిపాల్స్, నోడల్ ఆఫీసర్స్, శాతవాహన విశ్వవిద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆ నలుగురు చుట్టే రాజకీయమంతా..?

తిరుపతి: ఏపీలో కుల రాజకీయాలు అధికం. ఫలానాకులం ఫలానా పార్టీకి అనుకూలం అని చెప్పడమే కాదు.. తాము అభిమానించే రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలని బలంగా కోరుకుంటారు. అవసరంఅనుకుంటే తామే రంగంలోకి దిగుతారు. ప్రపంచం నలుమూలల నుంచి తమ కులం కోసం ఏపీకి వస్తుంటారు. అంతలా మారింది ఏపీలో కుల రాజకీయం. 2024 ఎన్నికల్లో టిడిపి కోసం రంగంలోకి దిగింది కమ్మ సామాజిక వర్గం. అంతకు ముందు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం రంగంలోకి దిగింది రెడ్డి సామాజిక వర్గం. 2024 ఎన్నికల్లో జనసేన కోసం రంగంలోకి దిగింది కాపు సామాజిక వర్గం. ఇలా ప్రధాన సామాజిక వర్గాలు పార్టీల వారీగా విడిపోయాయి. అయితే రెడ్డి సామాజిక వర్గం విషయంలో మాత్రం చాలా మార్పు కనిపించింది. ముఖ్యం గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆ సామాజికవర్గం ఆలోచన మారింది.2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్పార్టీఅధికారంలోకి రావాలని రెడ్డి సామాజిక వర్గం బలంగా కోరుకుంది. ఎంతలా అంటే ఆ సామాజిక వర్గం అహోరాత్రులు శ్రమించింది. ప్రత్యర్థి పార్టీలో రెడ్డి సామాజిక వర్గం సైలెంట్ అయ్యేలా చేసింది. ఆర్థికంగా కూడా వెన్నుదన్నుగా నిలిచింది. కానీ అధికారం లోకివచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఏమీ చేయలేదన్న భావన ఆసామాజిక వర్గంలో ఏర్పడింది. ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయన్న ఆవేదన వారిలో ఉండిపోయింది. అదే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీసింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డిసామాజిక వర్గం విషయంలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది.వివిధ రంగాల్లో ఉన్న రెడ్డి సామాజిక వర్గం వారిజోలికి వెళ్లకుండా.. వారి ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలిగించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న టాక్ వినిపిస్తోంది. దీంతో వైసీపీ దగ్గర ఉన్న ఆ కొద్ది రెడ్డి సామాజిక వర్గం కూడా ఇప్పుడు పూర్తిగా సైలెంట్ అయిపోయినట్లు తెలుస్తోంది.ఐదేళ్లపాటు ఆ నలుగురు మాత్రమే లబ్ధి పొందారు అన్న విమర్శ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. మిగతా సామాజిక వర్గం వారి విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా వారికి ఎటువంటి ఆర్థిక చేయూత తలేదు. మరోవైపు మద్యం కుంభకోణం కేసు చూస్తుంటే ఆ స్థాయిలో లబ్ది పొందారా.. ఆ నలుగురు సైతం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే.అయితే ఇప్పుడు ఆ నలుగురి కోసం రెడ్డి సామాజిక వర్గాన్ని కూడదీసే ప్రయత్నం చేశారు సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. రెడ్డి సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతోందని.. సంఘటితం చేసే ప్రయత్నం చేశారు. కానీ రెడ్డి సామాజిక వర్గంనుంచి ఆశించిన స్థాయిలో సహకారం మాత్రం దక్కడం లేదు.ఆస్థాయిలో మీరు ఆదాయం పొందితే.. మేం పోరాటం చేయాలా?మాకు ఒక్క రాజకీయ ప్రయోజనం అయినా చేకూర్చారా? అంటూ వారంతా నిలదీస్తున్నట్లు తెలుస్తోంది.వైయ స్సార్ కాంగ్రెస్ హయాంలో చాలామంది రెడ్డి సామాజిక వర్గం నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. ఆపై వివిధ రంగాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం నుంచి మొండి చేయి తగిలింది. మద్యం వ్యాపారం చేసుకుందామంటే ప్రభుత్వ పాలసీని మార్చేశారు. ప్రభుత్వమే నేరుగా నడుపుకునేలా చేశారు. అందులో కూడా ఆ నలుగురే లబ్ధి పొందారు. ఇసుక, మైనింగ్ గురించి చెప్పనవసరం లేదు. అందులో కూడా ఒకరిద్దరు మాత్రమే లబ్ది పొందారు. పోనీ ప్రభుత్వ నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టు దక్కించుకుంటే బిల్లులు చేయలేదు. ఇలా అన్నింట తమకు అన్యాయం జరిగిందన్న ఆవేదన రెడ్డి సామాజిక వర్గంలో ఉంది. అందుకే ఇప్పుడు వారు ముందుకు రావడం లేదు. అయితే రెడ్డి సామాజిక వర్గంతో పోల్చితే కమ్మ సామాజిక వర్గంలో ఐక్యత కనిపిస్తోంది.




# జావెలిన్ డే మరియు కిడ్స్ అథ్లెటిక్ మీట్ కు సిద్ధార్థ విద్యార్థి ఎంపిక

కరీంనగర్ అథ్లెటిక్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా వారు స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో స్థానిక భగత్నగర్లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈనెల రాష్ట్రస్థాయిలో 07.08. 2025 రోజున జనగామ జిల్లా ధర్మకంచ స్టేడియంనందు జరిగే అండర్10విభాగంలో 60 మీటర్స్ రన్నింగ్ బ్రాడ్ జంప్ పోటీలకు 6వ తరగతి చదువుచున్న ఎల్. దేవాన్షి ఎంపికైనది. ఈ సందర్భంగాఉత్తమ ప్రతిభకరబరిచిరాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి అభినందిస్తూ, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని విద్యార్థినుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం ఇతర విద్యార్థులు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

# అన్నదానం మహా గొప్ప దానం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి: సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలోనేషనల్ హైవే167పక్కన కాలవ వద్దులో గలశ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివా రికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. పూజఅనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ప్రతిభక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.కోరిన కోరికలు తీర్చే అభయ ఆంజనేయస్వామిగా చుట్టుపక్కలగ్రామాలలో పేరుపొందినది. ప్రతివారంసుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్ పై శిక్షణ శిబిరం




గోదావరిఖని : సోహం అకాడమీ సౌజన్యంతో, పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పెద్దపల్లి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మరియు మంథని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రోబోటిక్స్ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యాషాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా మరియు పెద్దపల్లి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విభాగాధిపతి ఎంఏ శుకూర్ ఈ కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి కార్యాశాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని జ్ఞాన సమర్జననే కాకుండా దాని వినియోగ, విశ్లేషణ అన్వయ సమర్థ్యాలను పరిపూర్ణంగా పెంపొందించుకోగలుగుతారని పేర్కొన్నారు.

విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలు, హార్డ్వేర్ అంశాలు, ప్రాజెక్ట్ డిజైన్ మరియు నిర్మాణం వంటి కీలక అంశాల్లో శిక్షణ ఇవ్వబడింది. ఈశిక్షణను సోహం అకాడమీ శిక్షకులు సంతోష్ శిక్షణ నిమిత్తం పూర్తిస్థాయి వివరణను పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో జీడీసీ గోదావరిఖని, జీడీసీ మంథని, మరియు జీడీసీ పెద్దపల్లి విద్యార్థులు పాల్గొన్నారు.మొత్తం ల100 మంది విద్యార్థులుల (69 మంది బాలికలు, 31 మంది బాలురు) ఈ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విద్యార్థులు తమ అభ్యాసాన్ని బలోపేతం చేసుకుంటూనే, భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానం అందించేందుకు వేదికగా మారే దిశగా అభివృద్ధి చెందుతున్నారని, రాబోయే ఆగస్టు 7, 2025న, సోహం అకాడమీ పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లను నిర్వహించనుంది. శిక్షణ పొందిన జీడీసీ గోదావరిఖని, జీడీసీ మంథని, జీడీసీ పెద్దపల్లి విద్యార్థులు తాము నేర్చుకున్న రోబోటిక్స్ పరిజ్ఞానాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోధించనున్నారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా , టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు మరియు టి ఎస్ కే సి మెంటర్ పిఉషారాణి ఈ సందర్భంగా తెలిపారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

కరీంనగర్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని,గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి తిమ్మాపూర్ మండల ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, రేణిగుంట గ్రామంలో హర్ ఘర్ బిజెపి (ఇంటింటికి బిజెపి ) ప్రోగ్రామ్ శక్తి కేంద్ర ఇన్చార్జి గడ్డం అరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా హాజరైన నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర లు ఇంటింటికి పంపిణీ చేసే బిజెపి కరపత్రాన్ని ఆవిష్కరించి కొత్తపల్లి, రేణిగుంటలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. గ్రామీణ రహదారులు, మురికి కాలువలు, స్మశాన వాటికలు, వీధి దీపాలు , ఇళ్లకు మంచినీటి సరఫరా మరుగుదొడ్ల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల జీవనోపాధి మెరుగుపరచడం కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసి అందరి ఆకలి తీరుస్తుంది బిజెపియే అన్నారు. అన్నదాతకు అండగా మోడీ ప్రభుత్వం నిలిచిందని,అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ సబ్సిడీలను అందిస్తుందని, పండించిన ప్రతి గింజనుకుంటూ, గిట్టుబాటు ధర కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుంద న్నారు. అలాగే కట్టెల పొయ్యి నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యంగా యువత భవిత కోసం బిజెపి బాటలు వేసిందని



తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పుపేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. తెలంగాణ లో 10 ఏళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని ఘాటుగా విమర్శించారు. నెరవేర్చని హామీలు, గ్యారంటీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, పేదలు,అన్నగారిన వర్గాల పట్లకాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు దురిశెట్టిరమేష్, ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజుయాదవ్, జిల్లా ఓబీసీమోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ.శ్రీనివాస్,మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి బూత్ అధ్యక్షులు సుద్దాల సతీష్, కాల్వ శ్రీనివాస్, జంగా సునీల్ రెడ్డి కుంభం శ్రీనివాస్,గడ్డం లక్ష్మణ్, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దెయ్యాల జాబితాలో కేటీఆర్ మిస్..!



హైదరాబాద్: కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దయ్యాలు వచ్చి చేరాయని" అని కవిత వేసిన బాంబు ప్రభావం ఇప్పటికీ ఇంకా తగ్గలేదు. ఆయన చుట్టూ ఉన్న వారెవరూ, వారిలో దయ్యాలు ఎవరు అని తేలుకునేందుకు మీడియా ఇప్పటికీ ఆపసోపాలు పడుతోంది. ఆ దయ్యాలెవరై ఉంటారనే విషయమై మీడియాలోని కాదు అన్ని పార్టీలలో ప్రముఖంగా చర్చకు వస్తూనే ఉంది. కొన్ని చానల్స్ కేసీఆర్ కు దగ్గరగా వ్యవహరించేవారిలో కేటీఆర్ ఒకరు కనుక ఆయన అయుండవచ్చని కథనాలు వచ్చాయి. అలాగే హరీష్ రావు, సంతోష్ కుమార్, జీవన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ఇలా చాలామంది నాయకుల పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కూడా కొడుతున్నాయి. అయితే ఆ జాబితాలో కేటీఆర్ ఉండవచ్చని భావిస్తూ, వీరి మధ్య అంతర్యుద్ధం, ఆధిపత్య పోరు జరుగుతోందని కూడా ఎవరికివారే వ్యాఖ్యలు చేయడం, అవి చిలువలు పలువలుగా మీడియా కథనాలు కూడా రాసింది. కానీ ఇప్పటికీ ఆ దయ్యాలు ఎవరో కవిత బహిర్గతం చేయడం లేదు. పార్టీ పెద్ద మనుషులు కూడా ఆ ప్రశ్నలకు జవాబు చెప్పడం లేదు.యితే ఒక చానల్ ఇంటర్వ్యూలో యాంకర్ ఏదో విధంగా ఆ దయ్యాలు ఎవరై ఉంటారని తెలుసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసినా ఆమె జవాబు చెప్పకుండా దాటవేశారు. తాను తన తండ్రి కేసీఆర్ కు రాసిన లేఖను మీడియాకు బహిర్గతం చేసిన వారెవరో పార్టీ నాయకులే గుర్తించాలని, వారిపై చర్యలు తీసుకునే వరకు బిఆర్ఎస్ కు దూరంగా ఉంటానని తేల్చి చెప్పారు.

కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరో కవిత తేల్చాలని చాలా మంది కోరుకుంటున్నారు. అని అడిగిన ప్రశ్నకు కూడా ఆమె దాటవేశారు. చివరికి తెలివిగా సెంటిమెంట్ ప్రశ్న వేసిన యాంకర్, ఆమె చెప్పిన జవాబుతో తన అనుమానాన్ని నివృత్తి చేసుకున్నాడు. ఈ సంవత్సరం కేటీఆర్ కు రాఖీ కట్టబోతున్నారా.? అని యాంకర్ అడగ్గా, గత సంవత్సరం జైళ్లో ఉండడంతో రాఖీ కట్టలేక పోయానని, ఈ సంవత్సరం తప్పకుండా రాఖీ కడుతానని ఆమె చెప్పారు. రాజకీయం వేరు రక్తసంబంధం వేరు అనిఅని ఆమె దొరికిపోయారు. రాజకీయాలు వేరు అంటున్నారు అంటే ఆ దయ్యాల్లో కేటీఆర్ కూడా ఒకరా అని వెంటవెంటనే అడుగగా, ఆమె కాదని జవాబు చెప్పగా, దయ్యాల జాబితా నుంచి ఒకరిని తొలగించవచ్చు అనడంతో ఆమె నవ్వుతూ అన్నతో తనకేమి ఇబ్బంది లేదని, ఒకటికి రెండుసార్లు చెప్పారు. అన్నయ్య అలాంటి వాడు కాదు అని, ఆ జాబితాలో అన్నయ్య లేదని తేల్చి చెప్పారు. అంటే ఇంకా కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల జాబితాలో ఎవరెవరు ఉన్నారో తెలుసుకునే పనిలో మీడియా తలమునకలయ్యింది. అయితే ఈ లేఖ బయటికి రావడం, దానిపై కవిత సీరియస్ గా స్పందించడం, అనంతరం పరిణామాలు అన్ని పార్టీ ప్రక్షాళనలో భాగంగా పెద్ద మనిషి వేసిన భారీ స్కెచ్ లో భాగమని తెలుస్తోంది. అసలు పార్టీని నట్టేట ముంచిన వారెవరో తెలుసుకొని, వారిని దూరం పెట్టే ప్రయత్నంలో భాగమని విశ్లేషిస్తున్నారు.

# జిల్లాలో ఎరువుల కొరత లేదు

## - కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో ఎరువుల సరఫరా,పంపిణీ వ్యవస్థను సమీక్షించే భాగంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ రేగొండ ప్రాథమికవ్యవసాయ పరపతి సంఘానికి చెందిన ఎరువుల దుకాణా న్నిఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్,స్టాక్‌బోర్డు, ఎరువుల నిల్వలు, కొనుగోలు రసీదుల పుస్తకాలను పరిశీలించి ఎరువుల సరఫరా మరియు పంపిణీపై అధికారులను ప్రశ్నించారు.రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని సూచించారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులకు ఎరువులు అందించడంతో పాటు పాసుపుస్తకాలు లేని రైతులకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఎరువులు తీసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.జిల్లాలో ఎరువుల సరఫరా సజావుగా కొనసాగుతుందని, ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ అవసరాల మేరకు ఎరువులు తీసుకోవాలని ఆయనస్పష్టం చేశారు. ఎరువుల సరఫరాలో పారదర్శకతను పాటించాలని,దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, అక్రమాలను సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేగొండ తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయా లను పరిశీలించారు.

మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగా యలు నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకా లం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

తరగతి గదులు వంటశాల మూత్రశాలలు పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగావిద్యాబోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. 10వ తరగతి గదిలో విద్యార్థుల ను సబ్జెక్టులపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అమలు చేయాలి


## జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తీర్మానం

కరీంనగర్: పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం పెన్షనర్స్ భవన్‌లో జరిగింది. సమావేశానికి అన్ని మండలాల నుంచి వచ్చిన శాఖల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. సభను ఉద్దేశించి సంఘం అధ్యక్షులు మోసం అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి తక్షణమే పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను చెల్లించాలని, పే రివిజన్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షనర్ల సమస్యలపై వేదికగా చర్చ ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దామెర మహేంద్ర రెడ్డి జిల్లా సంఘం చేపట్టిన కార్యక్రమాలపై నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు ఈ నివేదికపై విస్తృతంగా చర్చించారు. అనేక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యంగా కొత్తగా ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు కుటుంబ బాధ్యతలతో పాటు ఆర్థిక ఒత్తిడులు ఎదురవుతున్నాయని, పెన్షన్ లాభాలు ఆలస్యం కావడం వల్ల వారి జీవితాలు కష్టాల్లో పడుతున్నాయని మహేంద్ర రెడ్డి తెలిపారు. సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో చర్చలతో పాటు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 తర్వాత ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని




హెచ్చరించారు. జిల్లా కోశాధికారి బూరుగుపల్లి నరేందర్ ఆర్థిక నివేదికను సమర్పించారు. సమావేశంలో వచ్చే మూడేళ్ల కాలానికి మండల,నగర శాఖల ఎన్నికల షెడ్యూల్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరేందర్ రెడ్డి,కార్యదర్శులు తాటికొండ అంజయ్య, కె.సత్యనారాయణ, ఏ. ఎర్రయ్య, కె.శ్యాంసుందర్ రెడ్డి, పి.రామచంద్రరావు, ఎస్. పురుషోత్తం,డి.లక్ష్మీనారాయణ,రాష్ట్ర కౌన్సిలర్లు కె.మొగిలయ్య, జివి. రమణారావు, ఎం. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. మండల, నగర శాఖల నుంచి ఉస్మాన్ పాషా, మోహన్ రావు, కదారి కిష్టయ్య, కర్ర రాజిరెడ్డి, శ్రీధర్ రావు, కటకం భూమయ్య, రవీందర్ రాజు, శంషాద్దీన్,ఎస్.ఎల్లారెడ్డి, కె.చంద్రారెడ్డి, కె. ప్రభాకర్ రెడ్డి, రామస్వామి, సిహెచ్. రమణయ్య, జి. రాజిరెడ్డి, డి. బీరయ్య, విట్టల్ రావు, ఎం. రాజిరెడ్డి, ఆర్. మల్లయ్య, ఏ. రామచంద్రం, ఆర్. నరసయ్య, రాజమల్లయ్య, వి. గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి కష్టకాలమేనా..?



హైదరాబాద్: తెలంగాణలో బీఆర్ఎస్‌కు గడ్డు కాలం నడుస్తుంది. ఒకవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు కొనసాగుతుండగానే, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ రూపంలో బీఆర్ఎస్‌పై మరో పిడుగు పడింది.నేడో, రేపో స్థానిక ఎన్నికలంటూ హీట్ కొనసాగుతున్న వేళ.. వరుసగా బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టే అంశాలతో పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ముప్పేటదాడి కారణంగా.. తెలంగాణలో బర్నింగ్ టాపిక్ అయినటువంటి బీసీ రిజర్వేషన్ అంశంపై ఫోకస్ చేయలేకపోతుంది బీఆర్ఎస్.నిన్న మొన్నటి వరకు ఈ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల పంపిణీ కేసులంటూ ఎటాకింగ్‌కు దిగిన కాంగ్రెస్.. తాజాగా కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను ప్రజల ముందుంచింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో బీఆర్ఎస్ పెద్ద తలకాయలను టార్గెట్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావు పేర్లు ప్రస్తావించింది కమిషన్. దీంతో.. రివర్స్ ఎటాక్‌కు దిగింది బీఆర్ఎస్. అది కమిషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్ రిపోర్ట్ అని స్వయంగా కేసీఆరే విమర్శించారు. అంతేకాదు.. కమిషన్ రిపోర్ట్ పేరుతో జరిగే డ్యామేజీని కంట్రోల్ చేసేందుకు నాయకుల్ని రంగంలోకి దింపారు. ఇందులో భాగంగానే ఇవాళ హరీష్‌రావు ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. కమిషన్ పూర్తి రిపోర్ట్ బయటపెట్టకుండా.. కేసీఆర్ మీద నిందలు మోపడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శిస్తున్నారు.మరోవైపు.. కాంగ్రెస్ ఎటాక్‌తో ఇబ్బందుల్లో ఉన్న బీఆర్ఎస్‌ను బీజేపీ కూడా దెబ్బ కొడుతుంది. బీఆర్ఎస్ లాయలిస్టులకు గాలాలు వేసి.. బీజేపీలో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల ప్రాంతానికి చెందిన గువ్వల బాలరాజును తమ దారికి తెచ్చుకోవడంలో సక్సెస్ అయ్యారు. రేపో, మాపో గువ్వల బీజేపీ కండువా కప్పుకోబోతున్నారు. ఒక్క గువ్వలే కాదు.. మరికొందరు గులాబీ నేతలు కూడా బీజేపీలోకి రావడం గ్యారంటీ అంటున్నారు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు. అధికార కాంగ్రెస్ ముప్పేట దాడితోసతమతం అవుతున్న బీఆర్ఎస్‌కు,.. బీజేపీ కంట్లో నలుసు గా మారింది. ఎప్పుడు ఏ నాయకుడికి ఎర వేస్తుందనే టెన్షన్‌లో ఉన్నారు గులాబీ నేతలు.ఏదేమయినా.. కాంగ్రెస్, బీజేపీ వ్యూహాలకు బీఆర్ఎస్‌పై కారు మేఘాలు కమ్మాయి. దీంతో.. రెండు పార్టీలకు స్ట్రాంగ్ కౌంటర్స్ ఇస్తూ.. ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. మరోవైపు బీసీ కోటాపై బీఆర్ఎస్ స్టాండ్‌ను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతుంది.

# మాతా శిశు కేంద్రం, క్రిటికల్ కేర్ బ్లాక్ సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్: కరీంనగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగాన్ని, మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలను, పలు సౌకర్యాలను పరిశీలించారు. క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు,వార్డులు, ఆపరేషన్ థియేటర్ ఇతర బ్లాక్ లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిటికల్ కేర్ విభాగం నిర్వహణకు అవసరమైన ఆక్సిజన్ లైన్ సమకూర్చుకోవాలని, అవసరమున్న ఇతర సౌకర్యాలు, మరిన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్నిరకాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్యులను, ఇతర సిబ్బందిని సర్దుబాటు తీసుకోవాలని అన్నారు. మాతా శిశు విభాగంలో సౌకర్యాలు: కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతాశిశుసంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ ఓపి విభాగం,స్కానింగ్ గదిని పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి అందుతున్నసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకిటీఫా పరీక్ష తప్పనిసరి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసేవలు అందుబాటులో ఉన్నాయని గర్భిణీలకు తెలిపారు. ఓపివిభాగంలో ఉక్కపోత వల్ల గర్భిణీలు,పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే వీలైనన్ని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని,వెంటిలేషన్ ఉండేలా చూడాలని సూపరిం టెండెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో షెడ్‌నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.చెప్పులు విడిచేందుకు ప్రత్యేక ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీనా పాల్గొన్నారు.

# ఆకస్మికంగా ఆరోగ్య కేంద్రం తనఖీ

జయశంకర్ భూపాలపల్లి:రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి జిల్లాలోని రేగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవల అమలు, పారిశుధ్య పరిస్థితులు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఔట్ పేషెంట్ విభాగాలు, ఇంటర్నల్ వార్డులు, మందుల నిల్వ స్టోర్ ను ఆయన తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య సేవలపై చాలా ఫోకస్ చేస్తుందని విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్య శాలలు కీలక భూమిక వహించాలని అన్నారు. పారిశుధ్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు తప్పనిసరిగా నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రజల్లో వైద్య సేవలపై నమ్మకం కలిగించేలా సేవలు అందించాలి అని తెలిపారు. వైద్య సిబ్బంది సేవలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతరం రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తీపి రుగ్మతను.. తిప్పి కొడదాం



దయాబెటిస్.. దాదాపు ప్రతి ఇంట్లో వినిపించే జీవనశైలి ప్రధానమైన జబ్బు. ఇది ఒక్కసారి వస్తే జీవితాంతం వదలదు. బతికినంత కాలం మందులు వాడాల్సిందే. అయితే, ఇది నిన్నటి మాట. వచ్చిన రోగాన్ని తిరిగి వెనక్కి పంపించవచ్చనేది నేటి భరోసా! అవును ఇది అక్షరాల నిజమే. దయాబెటిస్‌ను నియంత్రించడమే కాకుండా వ్యాధిని వెనక్కి తిప్పి కొట్టవచ్చంటున్నారు వైద్యరంగ నిపుణులు. దీనికి కొన్ని నియమ నిబంధనలు, వయసు పరిమితి, వ్యాధి వచ్చిన కాలపరిమితి లాంటివి కీలకం అని చెబుతున్నారు. ఒక్కసారి షుగర్ వ్యాధి వచ్చిన తర్వాత రివర్సల్ దయాబెటిస్ ఎలా సాధ్యం, అందుకు పాటించాల్సిన ఆరోగ్య నియమాలు, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

దయాబెటిస్ అంటే రక్తంలో చక్కెర (బ్లడ్ గ్లూకోజ్) స్థాయులు పెరగడం. 80వ దశకానికి ముందు దయాబెటిస్ అనే సమస్య ఒకటి ఉందనే విషయం చాలామందికి తెలియదు. కాలక్రమేణా ఈ సమస్య 60 ఏండ్లు పైబడిన వారికి, బాగా డబ్బున్నవాళ్లలో మాత్రమే ఎక్కువగా కనిపించేది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఉరుకులు పరుగుల ఉద్యోగాలు తదితర కారణాలతో ప్రస్తుతం ఈ వ్యాధి వయసు, ఆర్థిక స్థాయి, లింగ భేదంతో సంబంధం లేకుండా అందరిలోనూ వస్తున్నది. పిల్లల్లో జువైనల్ దయాబెటిస్‌గా లేదా టైప్-1 దయాబెటిస్‌గాను, పెద్దల్లో ఎక్కువ శాతం టైప్-2 దయాబెటిస్ రూపంలో దాడి చేస్తుంది. శాస్త్రీయంగా చూస్తే దయాబెటిస్ రావడానికి ప్రధాన కారణం క్లోమగ్రంథిలోని బీటా కణాలు అవసరమైనంత మోతాదులో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేక పోవడం. లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిగా పనిచేయకపోవడం. వ్యాధి నిరోధక వ్యవస్థకు సంబంధించిన కారణం వల్ల చిన్నారుల్లో కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. బీటా కణాలు పనిచేయకపోవడం పిల్లల్లో అసలు ఇన్సులిన్ తయారు కాదు. అందు వల్ల వీళ్లకు తప్పనిసరిగా ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరం అవుతాయి. పెద్దవారిలో సర్వసాధారణంగా కనిపించేది రెండో రకం దయాబెటిస్.



90 శాతం మంది మధుమేహులు టైప్-2 ఉన్నవారే. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల దీన్ని నియంత్రించవచ్చు. స్థూలకాయం ఉన్న కొందరు మహిళల్లో గర్భిణిగా ఉన్నప్పుడు కనిపించేది జెస్టేషనల్ దయాబెటిస్. ఇది తాత్కాలికమే అయినప్పటికీ దీర్ఘకాలంలో టైప్ 2 దయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ.

ఎలా వెనక్కి పంపవచ్చు?: టైప్-2 దయాబెటిస్ ఉన్న రోగుల్లో మాత్రమే రివర్సల్ దయాబెటిస్ సాధ్యపడుతుంది. అంటే వ్యాధిని వెనక్కి పంపవచ్చు. టైప్-1 వారిలో రివర్సల్ దయాబెటిస్ సాధ్యపడదు.

ఎప్పుడు సాధ్యం?: షుగర్ వ్యాధి వచ్చిన రెండు సంవత్సరాల్లోపు, లేదా ప్రీ దయాబెటిస్ దశలో రివర్సల్ దయాబెటిస్ సాధ్యమవుతుంది. అంటే వచ్చిన రోగాన్ని వెనక్కి పంపవచ్చు. ఈ రివర్సల్ దయాబెటిస్ అనేది గతంలో కూడా ఉన్నది. కాకపోతే అప్పుడు అందుబాటులో ఉన్న మందులతో అది పెద్దగా సాధ్యపడలేదు. ప్రాచుర్యంలోకి కూడా రాలేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ రివర్సల్ దయాబెటిస్‌పై దృష్టి పెట్టారు. వైద్యరంగంలో వస్తున్న మార్పుల్లో భాగంగా ప్రస్తుతం ఊబకాయం కోసం కొత్త కొత్త మందులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటి సాయంతో రివర్సల్ దయాబెటిస్ మంచి ఫలితాలు ఇస్తున్నది. జీవనశైలిలో మార్పులతోపాటు కొన్ని రకాల మందులతో రివర్సల్ దయాబెటిస్ సాధ్యపడుతుంది.

సాధారణ చక్కెర స్థాయులు: పరగడుపున (అల్పహారానికి ముందు) ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయులు 100 ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా ఉండాలి. భోజనం చేసిన రెండు గంటల్లోపు పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ గ్లూకోజ్ స్థాయులు 140ఎంజీ/డీఎల్‌గా ఉండాలి.

చికిత్సా పద్ధతి: షుగర్ వ్యాధి వచ్చి, మందులు వాడుతున్న వారికి లేదా ప్రీ-దయాబెటిస్ రోగులకు రివర్సల్ దయాబెటిస్ చికిత్స అందించవచ్చు. అయితే ఇది అందరికీ సాధ్యపడదు. వ్యాధి వచ్చిన రెండేండ్ల లోపు వారిలో మాత్రమే మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఇక చికిత్స విధానంలోకి వెళ్తే షుగర్ వ్యాధిగ్రస్తులు దయాబెటిస్ మందులు వాడుతూనే వైద్యుల సూచన మేరకు ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు కూడా చేసుకోవాలి. అంతేకాకుండా వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. దీనివల్ల నెమ్మదిగా షుగర్ అదుపులోకి వస్తుంది. మొదటి నెలలోనే ఫలితాలు కనిపించడం మొదలవుతుంది. వీరికి మొదటి మూడు నెలల వరకు ప్రతినెలా షుగర్ పరీక్షలు చేస్తూ పర్యవేక్షించాలి. ఆ తర్వాత ప్రతి 3 నెలలకు ఒకసారి షుగర్ టెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే వ్యాధి నియంత్రణలోకి వచ్చిన తర్వాత క్రమంగా మందుల మోతాదును తగ్గిస్తూ పోతారు. ఫాస్టింగ్ (పరగడుపున) బ్లడ్ గ్లూకోజ్ స్థాయులు 100ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా, పోస్ట్ ప్రాండియల్ (తిన్న రెండు గంటల తర్వాత) బ్లడ్ గ్లూకోజ్ స్థాయులు 140ఎంజీ/డీఎల్, హెచ్‌బీఏ-1సి శాతం 5.7కంటే తక్కువగా వచ్చిన తర్వాత దయాబెటిస్ మందులను పూర్తిగా నిలిపివేస్తారు.

మూడు నెలల తర్వాత..: దయాబెటిస్ మందులు మానేసిన 3 నెలల తర్వాత కూడా ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయులు 100ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా, పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ గ్లూకోజ్ 140ఎంజీ/డీఎల్‌గాను, హెచ్‌బీఏ 1సి 5.7 శాతం కంటే తక్కువగా ఉంటే అప్పుడు రోగిని రివర్సల్ దయాబెటిస్ కింద పరిగణిస్తారు. అంటే షుగర్ వ్యాధి తగ్గినట్టుగా భావించవచ్చు. ప్రస్తుతం 10 మంది దయాబెటిస్ రోగులకు రివర్సల్ చికిత్స అందిస్తే అందులో ఆరుగురిలో వ్యాధి నియంత్రణలోకి రాగా ఇద్దరిలో రివర్సల్ దయాబెటిస్ ఫలితాలు వస్తున్నాయి. డైట్, బరువు, ఆహారపు అలవాట్లు మార్చుకుని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే రివర్సల్ దయాబెటిస్ సాధ్యమే! అంటే తాత్కాలికంగా షుగర్ తగ్గవచ్చు. ఈ సమయంలో షుగర్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. అయితే, మందులు వాడాల్సిన అవసరం లేదు. పాంక్రియా (క్లోమగ్రంథి) సామర్థ్యం అధికంగా ఉండటం వల్ల షుగర్ స్థాయులు తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

రీ-రివర్స్ దయాబెటిస్: ఒక్కసారి వచ్చి, తగ్గిపోయిన తర్వాత మళ్లీ వచ్చే దయాబెటిస్‌ను రీ-రివర్స్ దయాబెటిస్ అంటారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే అప్పుడు మళ్లీ దయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రివర్సల్ దయాబెటిస్ ఫలించిన కొందరు రోగుల్లో ఆరు నెలలకే మళ్లీ రీ-రివర్స్ దయాబెటిస్ రావచ్చు. ఆరోగ్య నియమాలు తు.చ. తప్పకుండా పాటించే వారిలో కొన్ని సంవత్సరాల వరకు కూడా మళ్లీ దయాబెటిస్ రాకపోవచ్చు.

పాటించాల్సిన ఆహార నియమాలు: బాగా మరపట్టిన బియ్యంతో చేసిన అన్నం తినకూడదు. బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ వంటి తెల్లటి పిండి పదార్థాలతో తయారుచేసిన వంటకాలకు దూరంగా ఉండాలి. ఆలు, బీట్‌రూట్, క్యారెట్లు కూడా తీసుకోకూడదు. బేకరీ పదార్థాలను అసలే తినకూడదు. కాఫీ, టీలో చక్కెరను పూర్తిగా తగ్గించాలి. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. కుటుంబ నేపథ్యం ఉన్నవారు..

కుటుంబ నేపథ్యంలో దయాబెటిస్ బాధితులు ఉన్నవారు పై నియమాలు కచ్చితంగా పాటించాలి. ప్రతిరోజూ కనీసం 20 నిమిషాలు లేదా వారంలో 150 నిమిషాలు వాకింగ్ లేదా రన్నింగ్ వంటివి చేయాలి. తల్లిదండ్రులకు షుగర్ ఉంటే వారి పిల్లలు తమ బరువును అదుపులో ఉంచుకోవాలి. ముఖ్యంగా డైట్‌ను కంట్రోల్ చేస్తే షుగర్ వ్యాధి రాకుండా నివారించుకోవచ్చు.

బరువు తగ్గడానికి..: జీఎల్‌పి-1 ఎనలాక్ మందులు సిమాగ్లోగ్లుటైడ్, నీరాగ్లుటైడ్ తదితర మాలిక్యూల్స్ అందుబాటులో ఉన్నాయి. వీటివల్ల షుగర్ నియంత్రణలోకి వచ్చి ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. దీంతో బరువు తగ్గడమే కాకుండా షుగర్ కూడా నియంత్రణలోకి వస్తుంది. చివరగా వ్యాధి రివర్సల్ అయ్యే అవకాశాలు ఉంటాయి.



## రాగి పాత్రల్లో నీళ్లు తాగితే ఎంతో ఆరోగ్యం

రాగి పాత్ర... అంటే ఏంటి అని అడిగే వాళ్ళు కూడా ఉంటారు ఈ రోజుల్లో. ఎందుకంటే... ఇపుడంతా ప్లాస్టిక్, గాజు గ్లాసులే ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. వీలైతే పేపర్ గ్లాసులు కూడా వాడేస్తున్నారు. కానీ, రాగి పాత్రలో మంచినీళ్ళు తాగితే ఎంత మంచిదో తెలుసా? ఇది బ్యాక్టీరియాను అరికడుతుందని పరిశోధనలో తేలింది. రాబ్ రీడ్ అనే మైక్రో బయాలజిస్ట్ ప్లాస్టిక్, మట్టి, రాగి పాత్రలలో విరోచనాకారి అయిన బాక్టీరియాతో కూడిన నీటిని వాటిలో ఉంచి, 48 గంటల తరువాత ఆ నీటిపై పరిశీలన చేశాడు. రాగి పాత్రలో ఉంచిన నీళ్ళలో బాక్టీరియా శాతం తగ్గింది. అదే ప్లాస్టిక్, మట్టి పాత్రలో ఉన్న బాక్టీరియా శాతం రెండింతలు అయ్యింది.

రాగి పాత్ర వల్ల ఉపయోగాలు:జీర్ణ వ్యవస్థకు మంచిది: రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్, అజీర్ణం వంటివి తగ్గడమే కాకుండా, కడుపుకి హాయి కలిగించి, ప్రాణాంతకరమైన బాక్టీరియాను కూడా నిర్మూలిస్తుంది. కిడ్నీ, లివర్ చురుకుగా పనిచేయడంలో తోడ్పడుతుంది.

బరువు తగ్గిస్తుంది: మనం అధిక బరువు తగ్గడానికి రకరకాల పండ్లు, కూరగాయలు వంటివి తింటూ ఉంటాం. కాని వాటివల్ల వచ్చే ప్రయోజనాల కన్నా, వాటికి ఖర్చుపెట్టిన డబ్బు వ్యర్థం అయిందన్న దిగులే ఎక్కువ. రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అది జీర్ణ వ్యవస్థను సరైన మార్గంలో నడిచేలా చేసి, కొవ్వు మరియు ఇతర చెడు బాక్టీరియాను శరీరం నుండి తీసేస్తుంది.

గాయాలను త్వరగా నయం చేస్తుంది: రాగిలో ఉండే యాంటీ-బాక్టీరియాతత్వం శరీరంలోని అనేక గాయాలను వేగంగా నయం చేయడంతోపాటు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరిచి, శరీరంపై ఉన్న గాయాలనే కాకుండా లోపల ఉన్న గాయాలను, ముఖ్యంగా కడుపులో ఉన్నగాయాలను కూడా తగ్గించడంలో సహాయం చేస్తుంది.

వయసును దాచేస్తుంది: కొంతమంది ఆరోగ్యపరంగా ఎంత చురుకుగా ఉన్నా వారి వయసుకు మించి కనిపిస్తూ ఉంటారు. ఈ సమస్య నుంచి బాధపడేవారు చాలామంది ఉన్నారు.

ఇలాంటి వారు రాగి నుండి ఉత్పత్తి అయ్యే ప్రయోజనాలతో వారి సమస్య నుండి విముక్తి లభిస్తుంది. ముఖంపై ఉన్న మచ్చలు, ముడతలు వంటివి రాగి తగ్గిస్తుంది.

క్యాన్సర్ వ్యాధి నుండి పోరాడుతుంది: రాగిలో ఉండే యాంటీ-ఆక్సిడెంట్స్ క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన రోగాల నుండి కాపాడుతాయి. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వారు చేసిన పరిశోధనాల ప్రకారం రాగి క్యాన్సర్‌ను ఎలా రానివ్వకుండా చేస్తుందో కనుగొనలేకపోయారు. కాని రాగి నిరంతరం క్యాన్సర్ వ్యాపింపజేసే వైరస్‌ను అడ్డుకోవడంలో తోడ్పడుతుందని ఆ పరిశోధనల్లో తేలింది.

మెదడును మెరుగుపరుస్తుంది: మన శరీర భాగంలో అతి ముఖ్యమైన అవయవాల్లో ఒకటి మెదడు. మనిషి శరీరంలో ప్రతీ ఒక్క భాగానికి మెదడుతో సంబంధాలు కలిగి ఉంటాయి. మెదడు నుండి ఆయా భాగాలకు న్యూరాన్ల ద్వారా సంకేతాలు అందుతాయి. ఈ న్యూరాన్లను మైలిన్ తొడుగు కాపాడుతుంది. రాగిలో ఉండే విలువైన పదార్థాలు ఈ మైలిన్ తొడుగును కపాడంతోపాటు, మెదడును చురుకుగా, యవ్వనంగా తయారుచేస్తుంది. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వారి ప్రకారం రాగిని రోజుకు 12మి.గ్రా కన్నా ఎక్కువ తీసుకునే అవసరం లేదు అంటే రాగి పాత్రలో కనీసం 8 గంటలు ఉంచిన మంచి నీటిని రోజుకి 3 నుంచి 4 సార్లు తీసుకుంటే సరిపోతుంది. అలాగే రాగి పాత్రని సబ్బుతో కాకుండా సగం కోసిన నిమ్మ చెక్కతో లేదా వంట సోడాతో రుద్ది నీటితో కడిగితే సరిపోతుంది.



## రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను అసలు తినకండి..

ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా చాలా మంది అస్తవ్యస్తమైన జీవనశైలిని పాటిస్తున్నారు. ముఖ్యంగా ఆహారం విషయంలో శ్రద్ధ ఉండడం లేదు. ఇష్టం వచ్చిన సమయానికి ఏది పడితే దాన్ని తింటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు.. జంక్ ఫుడ్‌ను విపరీతంగా లాగించేస్తున్నారు. ఇక రాత్రి పూట అధికంగా క్యాలరీలు ఉండే ఆహారాన్ని ఆలస్యంగా తింటున్నారు. ఇలా ఆహారం విషయంలో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుండడం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి. ఆహారం విషయంలో జాగ్రత్తలను పాటించకపోవడం వల్ల అధికంగా బరువు పెరుగుతున్నారు. దయాబెటిస్ వస్తోంది. గుండె జబ్బుల బారిన పడుతున్నారు. అయితే రాత్రి పూట కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండడం వల్ల ఆరోగ్యానికి కలిగే హాని నుంచి కొంత వరకు అయినా తప్పించుకున్న వారు అవుతారు. రాత్రి సమయంలో కొన్ని ఆహారాలను తినడం మానేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు.

**కారం, మసాలాలు, నూనె పదార్థాలు..:** రాత్రి పూట చాలా మంది కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తింటుంటారు. ముఖ్యంగా నాన్ వెజ్ కూరలు, బిర్యానీ, పులావ్ వంటి ఆహారాలను తింటుంటారు. అయితే రాత్రి పూట వీటిని తింటే జీర్ణాశయంలో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాక అజీర్తి ఏర్పడుతుంది. కడుపులో మంట, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. ఇవి నిద్రకు భంగం కలిగిస్తాయి. దీంతో రాత్రి పూట సరిగ్గా నిద్ర ఉండదు. ఇది మళ్లీ ఇతర వ్యాధులకు కారణమవుతుంది. కనుక రాత్రి పూట కారం, మసాలా ఆహారాలను తినడం మానేయాలి. అలాగే పకోడీలు, సమోసాలు, నూనె అధికంగా వేసి తయారు చేసే వేపుళ్లు, నూనె పదార్థాలు, ఇతర జంక్ ఫుడ్‌ను కూడా రాత్రి పూట తినకూడదు. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. పొట్టలో గ్యాస్ ఏర్పడేలా చేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. రాత్రి పూట నిద్ర కూడా సరిగ్గా పట్టదు.

**కొవ్వులు, ప్రోటీన్లు..:** రాత్రి పూట చాలా మంది రెస్టారెంట్లను తెప్పించుకున్న ఫుడ్‌ను తింటారు. లేదా బయటకు వెళ్లి భోజనం చేస్తుంటారు. ఈ క్రమంలోనే చాలా మంది చికెన్, మటన్, చేపలు, రొయ్యలు వంటి నాన్ వెజ్ ఆహారాలను బయట అధికంగా తింటుంటారు. వీటిని రాత్రి పూట తినడం అంత మంచిది కాదు. ఉదాహరణకు కబాబ్స్, బటర్ చికెన్ వంటి వాటిల్లో కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి రాత్రి పూట జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక రాత్రి వీటిని తీసుకోవడం మానేయాలి. అలాగే చక్కెర అధికంగా ఉండే ఆహారాలను లేదా స్వీట్లను రాత్రి పూట తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను విపరీతంగా పెంచుతాయి. దీంతో నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే దీర్ఘకాలంగా ఇలా చేస్తే టైప్ 2 దయాబెటిస్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

**టీ లేదా కాఫీ, ప్రాసెస్డ్ ఫుడ్స్..:**

కొందరు రాత్రి పూట భోజనం చేసిన అనంతరం టీ లేదా కాఫీ సేవిస్తుంటారు. ఇలా చేస్తే కెఫీన్ శరీరంలో అధిక మొత్తంలో చేరుతుంది. ఇది నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. కనుక రాత్రి పూట టీ, కాఫీలను తాగకూడదు. అయితే అంతగా తాగాలనిపిస్తే హెర్బల్ టీలను సేవించవచ్చు. కమోమిల్ టీని రాత్రి పూట సేవిస్తే మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. అదేవిధంగా రాత్రి పూట ప్రాసెస్ చేయబడిన ఆహారాలను కూడా తినకూడూదు. నూడుల్స్, రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను రాత్రి తినకూడదు. వీటిల్లో అధికంగా ఉండే సోడియం డీహైడ్రేషన్‌ను కలగజేస్తుంది. దీంతో కిడ్నీలపై భారం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి రాత్రిపూట ఈ ఫుడ్స్‌ను కూడా మానేయాల్సి ఉంటుంది. ఇలా రాత్రి పూట తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. బరువు పెరగకుండా ఉంటారు. గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.

## పెరుగులో మేలు చేసే గుణాలు



ఎండాకాలం తరుచుగా ఛాతిలో, కడుపులో మంటపుడుతూ ఉంటుంది. అలాంటప్పుడు చాలామంది కూల్‌డ్రింక్స్ లేదా కూలింగ్ వాటర్ తాగుతారు. వీటికన్నా పెరుగుతో చేసిన లస్సీగానీ, పెరుగు గానీ తింటే సమస్య తగ్గుతుంది. పెరుగులో శరీరానికి మేలు చేసే గుణాలు చాలా ఉన్నాయని ఆహార నిపుణులు చెబుతున్నారు.

ఆహారం తీసుకున్నా కడుపులో మంటగా ఉన్నప్పుడు రోజూ పరగడుపున ఒక కప్పు పెరుగు తింటే చాలా మంచిది. ప్రతిరోజూ పెరుగు తీసుకునే మహిళల్లో వెజైనల్ ఈస్ట్ ఇన్ఫెక్షన్లు వచ్చే చాన్స్ చాలా తక్కువని పరిశోధనలు చెబుతున్నాయి. పెరుగు శరీరంలో తేమ శాతం తగ్గిపోకుండా కాపాడుతుంది. అందుకే జీర్ణవ్యవస్థ పనితీరు బాగుంటుంది. పొట్టలో ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. హైబీపీ కూడా అదుపులోకి వస్తుంది. పని వల్ల బాగా ఒత్తిడికి గురైనవారు పెరుగు తీసుకుంటే అలసట తీరుతుంది. మంచి నిద్రలోకి వెళ్లి మెదడుపై ఒత్తిడి తగ్గుతుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా పెరుగు భాగం చేసుకోవాలి. పెరుగులో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు, దంతాలకు మేలు చేస్తుంది. పెరుగులో ఫాస్ఫరస్ కూడా ఉంటుంది. ఇది క్యాల్షియంతో కలవడం వల్ల ఎముకలు స్ట్రాంగ్ గా ఉంటాయి. రోజూ పెరుగు తినడం వల్ల భవిష్యత్తులో కీళ్లనొప్పులు, ఆస్టియోపోరోసిస్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

## ఎండల్లో పెరటి మొక్కల సంరక్షణ..

ఎండల్లో పెరటి మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వేసవికాలమని కుండీల్లోని మొక్కలకు కొంతమంది అదేపనిగా నీరు పోస్తుంటారు. ఇలా చేస్తే మొక్కల వేర్లు మురిగిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి..సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాతే మొక్కలకు నీళ్లు పోయాలి. ఈ సమయ మైతేనే.. నీళ్లు నేలలోకి ఇంకిపోవడానికి, వేర్లను చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కల సంరక్షణలో మొదట చేయాల్సిన పని 'కలుపు'ను ఏరివేయడం. వసంత మాసంలో మొక్కల పెరుగుదల ఎక్కువ. ఈ కాలంలో చీడపీడల బాధ తక్కువ. కాబట్టి, మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతుంటాయి. అయితే మొక్క మరింత ఆరోగ్యకరంగా ఉండా లంటే.. కత్తిరింపులు చేయాలి. క్రాసింగ్, దెబ్బతిన్న కొమ్మలు ఉంటే, వాటిని తొలగించాలి. మొక్కలు బాగా ఎదగాలని ఏ ఎరువులు పడితే అవి పరిమితికి మించి వాడకూడదు. మొక్కలకు సరిపోయేదే ఎన్నుకోవాలి. నత్రజని ఆధారిత ఎరువులు వేసవికి అనుకూలంగా ఉండటంతోపాటు మొక్కల పెరుగుదలనూ ప్రోత్సహిస్తాయి.



# రైతులు సలహాలు సూచనలు పాటించాలి

## వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్



కబాండ్ పూర్: రైతులు సలహాలు సూచనలు పాటించినప్పుడే అధిక దిగుబడి వస్తుందని పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. పాలకుర్తి మండలంలోని కుక్కలా గూడూరు గ్రామ రైతు గుండ్రా అజయ్ పత్తి క్షేత్రం లో వ్యవసాయ శాఖ అధికారి ప్రమోద్ కుమార్ నానో యూరియా పై క్షేత్ర స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఘన రూపంలో ఉన్న యూరియాను తగ్గించి ద్రవ రూపంలో ఉన్న నానోయూరియాను ఉపయోగించాలని,ఘన రూపంలో ఉండే ఎరువుల వాడకం వల్ల జరిగే నష్టాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ నానో యూరియా ను అన్ని పంట ఆకుల పై పిచికారీ చేసుకొని మంచి ఫలితాలు పొందవచ్చు. అంటే పంట విత్తిన / నాటిన తరువాత , కొద్దిగా పంట పెరిగి ఆకుల ఏర్పడిన పిదప , పై పాటుగా ఈ నానో యూరియా ను ఆకులు బాగా తడిచేటట్లు చేతి పంపు / పవర్ స్ప్రేయర్ / డ్రోన్ ద్వారా పిచ్చికారీ చేసుకోవచ్చు. యూరియా బస్తాలు కొని వేయాలంటే, కూలీల ఖర్చు చాలా ఎక్కువ. కాని ఈ నానో యూరియా ద్వారా ఇబ్బంది లేకుండా పంట పై పిచికారీ చేస్తే సరిపోతుంది. అట్లాగే వరి నాటి దుబ్బు చేస్తే దగ్గర నుండి ఈ నానో యూరియా పిచికారీ చేసుకోవచ్చు. పాత పద్ధతి (బస్తాల) వాడినప్పుడు 30% ఎరువు పనితనం ఉంటుంది అదే నానో యూరియా వాడినప్పుడు పనితనం 80% వరకు ఉంటుంది. దీనికి తోడు యూరియా తో పోల్చితే నానో యూరియా చవక. ఒక ఎకరానికి : అర లీటర్ సరిపోతుంది, ధర : 225 రూపాయలు మాత్రమే పంటల పై 2 - 3 ధపాలు గా పిచికారీ చేసుకోవాలి అని పేర్కొన్నారు. పత్తి సాగులో పెరుగుదల, దిగుబడి మరియు పోషకాల శోషణను (గ్రహించి) పెంచడానికి నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించవచ్చు , అదే సమయంలో సాంప్రదాయ యూరియా అవసరాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా పుష్పించే మరియు కాయల అభివృద్ధి వంటి నిర్దిష్ట పెరుగుదల దశలలో నానో యూరియాను ఆకులపై వేయడం వల్ల పత్తి ఉత్పాదకత మరియు నాణ్యత పెరుగుతుంది అన్నారు. నానో యూరియా కణాలు సాంప్రదాయ యూరియా కంటే చిన్నవిగా ఉంటాయి, ఇవి మొక్కల కణజాలాలలోకి బాగా చొచ్చుకుపోవడానికి మరియు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించడానికి వీలు కల్పిస్తాయి. సాంప్రదాయ యూరియా వాడకంతో పోలిస్తే నానో యూరియా అధిక దిగుబడికి దోహదపడుతుంది. నానో యూరియాను సాధారణంగా ఆకులపై పిచికారీగా ఉపయోగిస్తారు, ఇది నేలపై పిచికారీ చేయడం కంటే సౌకర్యవంతంగా మరియు సమర్థవంతంగా ఉంటుంది అని ఒక ప్రకటన లో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కుక్కలు గూడూరు గ్రామ డీలర్లు మరియు అభ్యుద రైతులు పాల్గొన్నారు.

### మంథని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

**-వరుస క్రమంలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్న విద్యార్థులు**

మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఎన్నికలను నిర్వహించినట్లు కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ అరిసె శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ యాక్టివిటీ లో భాగంగా స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వివిధ పోస్టులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో విద్యార్థులు తమ తమ నామినేషన్లు సమర్పించారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్, వైస్‌కెప్టెన్ వివిధ విభాగాలకు విద్యార్థులు పోటీలో నిలబడ్డారు. పోలింగ్ ఆఫీసర్, బూత్ ఏజెంట్లు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటుచేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు వరుస క్రమంలోనిలబడి ఓటు హక్కును వినియోగించు కున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జాఫర్, సుదర్శన్ రెడ్డి, నరేష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలి




**విద్యార్థులు రోజూ బడికి వచ్చేలా చూడాలి**

**పాఠశాలల్లో గదులు, సౌకర్యాలు నిరుపయోగంగా ఉంటే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్: జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్ల, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూళ్లలో ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు 85 శాతానికి తగ్గకుండా ఉండాలని, క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల హాజరు శాతాన్ని తెలియజేయాలని, రోజు పిల్లల్ని పంపించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో కల్పించిన అన్ని సౌకర్యాలు వినియోగంలో ఉండాలని, నిరుపయోగంగా ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్ల హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని ఆదేశించారు. హరిత విద్యాలయ రిజిస్ట్రేషన్లలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూలో కారం, నూనె మసాలా వంటి వాటిని నిర్ణీత మోతాదుకు మించి వాడొద్దని అన్నారు. మండల విద్యాధికారులు జిల్లాలోని పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలను తరచూ సందర్శిస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు తీరును, నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలల్లో గదులను ఖాళీగా ఉంచరాదని, రీడింగ్, డైనింగ్, లైబ్రరీ తదితర అవసరాల కోసం వినియోగించుకోవాలని అన్నారు. గదులు, కల్పించిన సౌకర్యాలు నిరుపయోగంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యలో చదవడం, రాయడం, బేస్ లైన్ ఫలితాల నమోదు వంటి అన్లైన్ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలంలో బి.ఎం.ఎస్. చెప్పిందే నిజమైంది!

**- నేటికీ ఎఐటియుసి,ఐఎన్టియుసిలకు జ్ఞానోదయం,**

**- వేలంపాటలో పాల్గొనవద్దని తప్పు చేసిన సంఘాలు.**

**- కోల్ సెక్టర్ కార్మికుల భవిష్యత్ కోసం బీ ఎం ఎస్ పోరాటం**

జయశంకర్ భూపాలపల్లి: సింగరేణి భూపాలపల్లి ఏరియా ఓపెన్ కాస్ట్ 2లోఉదయం గెట్ మీటింగ్ జరిగింది. సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘం బీ ఎం ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరుఅయినారు. ఈ సమావేశంకు నాగుల రాజయ్య పిట్ కార్యదర్శి అధ్యక్షత వహించారు, సమావేశంలో ముఖ్య అతిథిగా అప్పాని శ్రీనివాస్. మరియు బ్రాంచి ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ మాట్లాడుతూ... 2019 నుంచే బి.ఎం.ఎస్. అనేక వేదికలపై బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొంటేనే సింగరేణికి లాభం అని చెబుతూ వచ్చింది. బిఎంఎస్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇన్చార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, నేటి బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి సింగరేణికీ బొగ్గు గనులు కేటాయించాలని కోరగా, వేలంపాటలో పాల్గొంటేనే ప్రతి గని సింగరేణికే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఈ విషయాన్ని బి.ఎం.ఎస్. అనేకసార్లు సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, ఆనాటి తెలంగాణ ప్రభుత్వం కె.సి.ఆర్. ప్రభుత్వ హయాంలో పెడ చెవిన పెట్టింది. కొన్ని కార్మిక సంఘాలు ప్రభుత్వాలకు వంత పాడుతూ పట్టించుకోలేదు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని అసంబద్ధమైన, అబద్ధపు ప్రచారం చేస్తూ కార్మికులను కూడా తప్పుదోవ పట్టించాయి. దాంతో కోయగూడెం, జెవిఆర్ఓసి గనులు ప్రైవేట్‌కు వెళ్లిపోవడానికి కారణమైన ఈ పరిణామానికి బాధ్యులైన కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలని బి.ఎం.ఎస్. డిమాండ్ చేస్తోంది. బొగ్గు బ్లాకుల వేలంతో లాభాలు..వేలంపాట ద్వారా బొగ్గు గనులు పొందితే కేవలం 4% టాక్స్ మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తుంది. పాత పద్ధతుల్లో వేలంపాట లేకుండా గనులు కేటాయిస్తే, సింగరేణి 14% టాక్స్ రూపంలో చెల్లించాల్సి వస్తుంది.

లగత ప్రభుత్వాలు రాష్ట్ర ఖజానాను నింపుకోవడానికి సింగరేణి సంస్థను పణంగా పెట్టి కార్మికులను తప్పుదోవ పట్టించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని తప్పుడు ఆరోపణలు చేసి కార్మికులను మోసం చేశాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జెవిఆర్‌ఓసి వేలంపాట ద్వారా అవంతిక కంపెనీ పొందడం జరిగింది. కానీ అవంతిక కంపెనీ బొగ్గు ఉత్పత్తి చేయాలంటే ఓవర్ బర్డెన్ వేయడానికి స్థలం లేదు. కోయగూడెం ఓసీ-1/70 యాక్ట్ ప్రకారం ప్రైవేట్ సంస్థలు ఉత్పత్తి చేయడం గిరిజన చట్టాలకు విరుద్ధం. ఒకవేళ ప్రైవేట్ సంస్థలు ఉత్పత్తి చేస్తే, 100% గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉంది. కనుక, ఈ రెండు బొగ్గు గనులు సింగరేణికే కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని బి.ఎం.ఎస్. యాజమాన్య మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. అదే విధంగా, సింగరేణికి పెండింగ్‌లో ఉన్న రు. 39,661, 57 కోట్లు వెంటనే వసూలు కోసం కార్మికులు, కార్మిక సంఘాలు సింగరేణి బౌషత్ కోసం ఐక్యంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అలాగే బాధ్యత గల గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను 2 గెట్ మీటింగ్ సమావేశంలో అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కారం కార్మికులకు మెరుగైన వైద్యం కోసం కోల్ బెల్ట్ లో కార్మికులకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించడం. కార్మికుల స్వంత ఇంటి కళ, రెండు గుంటల స్థలం ఇప్పించుట, అన్ని క్యాటగిరిల కార్మికులకు మెరుగైన క్యాడర్ స్కింలు అమలుచేయడం, నూతన బొగ్గు గనులు, సింగరేణి లో కారుణ్య నియామకాల ద్వారా నూతన ఉద్యోగాల కొనసాగింపుతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుటాని రజిలేని పోరాటం చేస్తుందని మాతో కలిసి కార్మికులు పోరాటాలు విజయవంతం చేయటానికి సిద్ధం కావాలని పిలునిస్తున్నాం. ఈ సమావేశంలో పిట్ కార్యదర్శి నాగుల రాజయ్య, అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో బిఎమ్ఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజంధర్, బ్రాంచి కార్యదర్శి రఘుపతి రెడ్డి, రాసకట్ల సాగర్ సదానం దం తాండ్ర మొగిలి సారా శ్రీనివాస్ కుమర్ బ్రాంచి నాయకులు, వెంకటేశ్వర్లు మారం లక్ష్మణ్, ఓరమ్ లక్ష్మణ్,రాంచందర్ తో పాటు నాయకులు కార్యకర్తలు కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.

# నల్గొండ, ఖమ్మం జిల్లాలకు మహర్దశ

నల్గొండ,: ఏ పట్టణానికి అయినా.. ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందంటే ఈ ప్రాంతవాసులకు ఎంతో సంతోషం కలుగుతుంది. ఆ ప్రాంత ప్రజలతో పాటు.. చుట్టు పక్కల గ్రామాలకు కూడా ఆ రింగ్ రోడ్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అంతే కాకుండా.. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. ఇప్పటికే తెలంగాణలో హైదరాబాద్ చుట్టూ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తాజాగా సూర్యాపేట చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్లాన్ సిద్ధం చేశారు. సూర్యాపేట పట్టణ అభివృద్ధికి సరికొత్త అడుగులు పడుతున్నాయి. 2045 వరకు పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఒక సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఇది సూర్యాపేట రూపురేఖలను సమూలంగా మార్చనుంది. గతంలో 1982 నాటి జనాభా ఆధారంగా రూపొందించిన పాత మాస్టర్ ప్లానే నేటికీ అమలవుతుండటంతో.. స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బఫర్, గ్రీన్ జోన్‌లలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త ప్రణాళికతో పట్టణ జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆశిస్తున్నారు. మున్సిపల్ ప్లానింగ్ విభాగం రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం త్వరలోనే పరిశీలించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే 20 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. గతంలో సూర్యాపేట పట్టణం 24 చదరపు మైళ్ల మేర విస్తరించి ఉండగా.. కొత్త ప్రణాళిక ప్రకారం ఇది 93.48 చదరపు మైళ్లకు విస్తరించనుంది. దాదాపు 950 కిలోమీటర్ల రోడ్లతో పట్టణం అభివృద్ధి చెందుతుంది. 2018లో మున్సిపాలిటీలో కలిసిన దురాజ్‌పల్లి, కుడకుడ, కుసుమవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, రాయినిగూడెం వంటి ప్రాంతాలు కూడా ఈ కొత్త మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వస్తాయి. ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు.. రాబోయే 20 ఏళ్లలో పెరిగే అదనపు జనాభాను.. అలాగే ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికను రూపొందించారు. రోడ్లు, పార్కులు, వీధి దీపాలు, రవాణా వ్యవస్థ, డంపింగ్ యార్డులు, తాగునీటి వసతులు, ప్రజల మరుగుదొడ్లు, విద్య, వాణిజ్య సంస్థలు, కూడళ్లు, ఐటీ కేంద్రాలు, వైద్య కళాశాల, పర్యాటకం, పచ్చని ప్రాంతాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. సూర్యాపేటకు ఒక ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు నుంచి బుర్కపేట తండా, కొత్త కలెక్టరేట్, దురాజ్‌పల్లి, కుసుమవారిగూడెం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. మూసాయిదాకు ఆమోదం లభించాక.. ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి తుది రూపు ఇవ్వనున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో సూర్యాపేట చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. దీంతో ఆ ప్రాంతాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చి.. స్థానికులకు ఆర్థికంగా మేలు జరుగనుంది. ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డు, శాంతినగర్, శబరినగర్, కొత్త బస్టాండ్ ఎదురు భాగం వంటి ప్రాంతాలు పారిశ్రామిక జోన్‌లో ఉన్నాయి. వీటితో పాటు సద్దుల చెరువు పక్కన ఉన్న కాలనీలు బఫర్ జోన్‌లో ఉండటంతో.. ఇక్కడ నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఇచ్చేది కాదు. దీంతో చాలామంది అనుమతులు లేకుండానే ఇళ్లను నిర్మించుకుంటున్నారు. దీనివల్ల మున్సిపాలిటీ ఏటా దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతోంది. అయితే.. నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం.. ఈ ప్రాంతాలన్నీ నివాసిత జోన్లుగా మారనున్నాయి. ఎస్పీ ఆఫీస్ సమీపంలో ప్రజల అవసరాల కోసం కొత్త ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల ఈ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు సులభంగా లభించడంతో పాటు, మున్సిపాలిటీకి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. మొత్తంగా.. ఈ కొత్త మాస్టర్ ప్లాన్ సూర్యాపేటను ఒక ఆధునిక, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్ది.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. ఇదిలా ఉండగా.. ఇటీవల సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లకు ఆమోదం తెలిపింది రైల్వే శాఖ. ఒకటి శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ఉండగా.. ఇది సూర్యాపేట మీదుగా వెళ్లనుంది. మరొకటి.. డోర్నకల్ నుంచి గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కూడా అనుమతి లభించింది.

# మోడి గిఫ్ట్ పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ



కరీంనగర్: గంగాధర మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 220 మంది పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం చాలా శుభ పరిమాణమమని గంగాధర మండల బీజేపీ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ అన్నారు. ఈ సందర్భం గా గంగాధర మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్నటువంటి 40 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసిన అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడం కోసం ఈ సైకిల్ ఎంతగానో ఉపయోగపడుతుం దని అన్నారు. ఈ సైకిల్ లు పంపిణీ కోసం సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ప్రభాకర్ రావు,గంగాధర ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,జిల్లా కోశాధికారి వైద రామా నుజం,అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్,ఓబీసీ ముర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్,మాజీ మండల అధ్యక్షులు కోలా అశోక్, సదాల భాస్కర్ జిల్లా కౌన్సిల్ నెంబర్,గాలిపెల్లి శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, తాళ్ల రాజశేఖర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు, మూత నర్సింహారెడ్డి ,రేండ్ల శ్రీనివాస్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా నాయకులు వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి,పెంచాల రాములు,ఆకుల మనోహర్,సర్వ శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి,జాతర కొండ మహేష్ దెయ్యాల ప్రణయ్,తుమ్ కరుణాకర్, దేశెట్టి శ్రీనివాస్,పృధ్వి గౌడ్, పెరుక మహేష్ కట్ల శ్రీనివాస్,గరిగంటి సుమన్, విద్యార్థుల తల్లిదండ్రులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన తండ్రి కొడుకులు



పెద్దపల్లి: యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ 5642 మీటర్ల పర్వతాన్ని అధిరోహించిన పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకు వివేకానంద రెడ్డి, మహిపాల్ రెడ్డిలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. మం గళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తండ్రి కొడుకులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సెంటనరీ కాలనీకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక మాజీ సైనికుడని, ఇంటర్నేషనల్ మౌంటనీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ గా ఇప్పటికే దాదాపు 12 పర్వతాలను అధిరోహించిన ఘనత సాధించారని తెలిపారు. అలాగే లెంకల మహిపాల్ రెడ్డి కొడుకును కూడా పర్వతారోహకుడిని చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం పర్వతాన్ని అధిరోహించేలా శిక్షణను ఇవ్వడం జరిగిందనిశిక్షణానం తరం హిమాచల్ ప్రదేశ్ లోని పతాల్సు పర్వతాన్ని వివేకానంద రెడ్డి అధిరోహించడం జరిగిందన్నా రు. తనలో ఉన్న ఆసక్తిని గమనించిన తండ్రి మహిపాల్ రెడ్డి శిక్షణను ఇచ్చి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్ పర్వతారోహణకు గత నెల 28న రష్యాకు బయలుదేరడం జరిగిందని, అక్కడ చేరుకున్న వివేకానందకు ఐదు రోజుల శిక్షణ అనంతరం పర్వతాన్ని అధిరోహించ దం జరిగిందన్నారు. అత్యంత ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ మాస్టర్ వివేకానంద రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నోటు డ్రగ్స్ అనే బ్యానర్ ని ఆవిష్కరిం చారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనేదే మహిపాల్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని, మహిపాల్ రెడ్డి అధిరోహించిన అన్ని పర్వతాలపై సే నోటు డ్రగ్స్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించడం జరుగుతుందన్నారు.

# సినిమా..

## సోలో బాక్సాఫీస్ సునామీ...


## మహావతార్ నరసింహ..






చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయం సాధించడం.. ఇప్పటికీ ఎన్నో సినిమాల విషయంలో అదే జరిగింది. ఇప్పుడు యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ మూవీకి అదే రిపీట్ అయింది. ఎలాంటి ప్రచారం లేకుండా విడుదల అయిన ఆ సినిమా.. సంచలనం సృష్టిస్తోంది. సంక్రాంతి పండుగ తరహా వాతావరణం థియేటర్స్ లో ఫుల్ గా కనిపిస్తోంది. బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో సందడి చేస్తున్న మహావతార్ నరసింహ.. భారీ వసూళ్లను రాబడుతోంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు క్రియేట్ చేసిన ఆ మూవీ.. రీసెంట్ గా రూ.100 కోట్ల క్లబ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఇండియాలో పది రోజులకు గాను రూ.105 కోట్లు కలెక్ట్ చేసింది. అలా చేసిన ఫస్ట్ యానిమేషన్ మూవీగా కొత్త చరిత్రను క్రియేట్ చేసింది. మొదటి రోజు రూ.1.35 కోట్లు మాత్రమే రాబట్టిన ఆ సినిమా.. పదో రోజు ఏకంగా రూ.10 కోట్లకు పైగా కలెక్షన్లు సొంతం చేసుకోవడం విశేషం. మొత్తానికి ఓ రేంజ్ లో సందడి చేస్తున్న మహావతార్ నరసింహ.. సోలోగా థియేటర్స్ ను ఏలుతోంది. ఆ సినిమా తప్ప మిగతా సినిమాలన్నీ వసూళ్ళ పరంగా డీలా పడిపోయాయని చెప్పాలి. ఇప్పుడు పదకొండో రోజు రూ.8 కోట్లు రాబట్టింది మహావతార్ నరసింహ. అదే సమయంలో మిగతా సినిమాలన్నీ అందులో సగం కూడా రాబట్టలేకపోయాయి. అజయ్ దేవగన్ సన్ ఆఫ్ సర్దార్ 2 మూవీ నాలుగో రోజు దాదాపు రూ. 2.50 కోట్ల నికర వసూళ్లు మాత్రమే ఆర్జించింది. 10.20 శాతం తక్కువ ఆక్యుపెన్సీ రేటు ను సొంతం చేసుకుంది. నాలుగో రోజు దాదాపు రూ. 1.40 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. హిందీ మార్కెట్ లో మొత్తం ఆక్యు పెన్సీ 12.75 శాతం మాత్రమే. మరోవైపు, టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన కింగ్ డమ్ మూవీ కూడా సోమవారం నాడు తక్కువ వసూళ్లే రాబట్టినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మొత్తానికి మహావతార్ నరసింహ రిలీజ్ అయ్యాక వివిధ చిత్రాలు వచ్చినా బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా అంత సందడి చేయలేకపోయాయి. ఇప్పుడు ఈ వారం మరికొన్ని సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందు కు రెడీ అవుతున్నాయి. కానీ మహావతార్ నరసింహ దూకుడు మాత్రం తగ్గేలా కనిపించడం లేదు. మరి ఓవరాల్ గా ఎంతటి వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి.

## విశ్వంభరలో ఓ అందమైన చందమామ..



టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వస్తున్న విజువల్ వండర్ విశ్వంభర సినిమా పట్ల అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. సోషియో ఫాంటసీ జోనర్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ని యంగ్ డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మెగాస్టార్ సరసన త్రిష ప్రధాన కథానాయికగా కనిపించనుండగా, కన్నడ బ్యూటీ ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, ఇతరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాజిటివ్ ఎనర్జీ ఇచ్చిన నెగిటివ్ రోల్ ఇప్పుడు చిత్ర బృందం ఆశికా రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో ఆశికా రంగనాథ్ సంప్రదాయ దుస్తుల్లో, చందమామ లాంటి మెరుపుతో అందంగా కనిపించారు. నెక్లెస్ చేతికి గాజులు, నుదుటి బొట్టు.. మొత్తం లుక్ ఆకర్షణీయంగా, కలర్‌ఫుల్‌గా ఉండటంతో ఈ క్యారెక్టర్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఆమె గ్లామర్ యాంగిల్‌ని హైలైట్ చేస్తూ రూపొందించిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. మెగా ఫ్యాన్స్ తో పాటు సాధారణ ఆడియన్స్ కూడా ఆశికా కొత్త లుక్‌పై పాజిటివ్ కామెంట్లు చేస్తున్నారు. విశ్వంభర మూవీలో ఆశికా రంగనాథ్ కీలక పాత్రలో నటించబోతున్నారు. త్రిషతో పాటు చిరు సరసన మరో గ్లామరస్ ఫేస్‌గా ఆమె స్థానం సంపాదించుకుంది. కన్నడలో స్టార్ ఇమేజ్ ఉన్న ఆశికా, తెలుగులో విశ్వంభరతో మరింతగా క్రేజ్ సంపాదించుకునే అవకాశం ఉంది. తాజాగా విడుదలైన పోస్టర్ ఆధారంగా ఆమె పాత్ర సినిమాకు ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, త్రిష, ఆశికా రంగనాథ్ మధ్య సీన్స్ సినిమా హైలైట్ కానున్నాయని టాక్.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' నుండి కొత్త అప్‌డేట్



ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తను కమిటైన సినిమాలని శరవేగంగా పూర్తి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసి ఇటీవల ఆ చిత్రం విడుదల కూడా చేశారు. ఇక పవన్ నటించిన మరో చిత్రం ఓజీ కూడా షూటింగ్ పూర్తి చేసుకొని రిలీజ్‌కి రెడీగా ఉంది. సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇక పవన్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ మూవీ కూడా సక్సెస్ ఫుల్‌గా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇన్నాళ్లు రాజకీయాల కారణంగా సినిమా షూటింగ్ లను పక్కన పెట్టిన ఆయన ఇప్పుడు వరుసగా కమిట్ అయిన సినిమాలను ఫినిష్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో మొదలైన ఓ పాట షూటింగ్ తాజాగా ముగిసింది. ఈ షెడ్యూల్ పూర్తవడంతో సినిమాకు సంబంధించిన కీలక దశ పూర్తయినట్టైంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్‌తో దిగిన ఓ పవర్‌ఫుల్ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తుండగా, ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. పవన్ గెటప్‌కి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఈ లుక్‌కి సంబంధించిన క్రెడిట్ హరీష్ శంకర్‌కే ఇవ్వాల్సిందేనంటూ కామెంట్లు వస్తున్నాయి. అయితే మాటిస్తే నిలబెట్టుకోడం , మాట మీదే..నిలబడ్డం, మీరు పక్కనుంటే , కరెంటు పాకినట్టే అంటూ హరీష్ ఇచ్చిన క్యాప్షన్ మరోసారి పవన్‌పై తనకున్న అభిమానాన్ని తెలియజేసింది. పవన్ కళ్యాణ్ ఇచ్చిన సపోర్ట్ వలన ఈ షెడ్యూల్ త్వరగా పూర్తైందని హరీష్ శంకర్ అన్నారు. ఈ రోజుని జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకి మరింత పవర్ ఇచ్చింది. మాకు సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు అంటూ హరీష్ శంకర్ ట్వీట్ చేశారు. ఇటీవలే హీరోయిన్ రాశీఖన్నా సెట్లో జాయిన్ అయ్యారు. మరో హీరోయిన్ శ్రీలీల పాత్ర కూడా ఇందులో కథానాయికగా నటిస్తుంది. సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ చిత్రానికి స్వరాలు సమకూరుస్తుండగా, త్వరలో మరో పాట విడుదల అయ్యే అవకాశం ఉంది. దీనితో హైప్ మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది గ్రాండ్ రిలీజ్‌కి ప్లాన్ అవుతోంది. మరోవైపు ఇటీవల విడుదలైన ఓజీ సినిమా పాటకు వస్తున్న రెస్పాన్స్ కూడా పవన్ ఫ్యాన్స్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ఇది పవన్ కళ్యాణ్ అభిమానులకి ఫెస్టివల్ సీజన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాబోయే రోజుల్లో మరిన్ని అప్‌డేట్లు, సర్‌ప్రైజ్‌ల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు...

## రజనీకాంత్ మంచి మనసు..

## పిల్లలకి బహుమతులు కొనడానికి 350 మందికి గిఫ్ట్ ప్యాక్స్



సూపర్ స్టార్ రజినీకాంత్ నటన, స్టైల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయనలోని మంచితనాన్ని చూసి ఎవ్వరైనా మెచ్చుకోవల్సిందే. తాజాగా 'తలైవా' రజినీ గురించి అక్కినేని నాగార్జున ఒక హృద్యమైన విషయాన్ని వెల్లడించారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో రజినీకాంత్‌తో పాటు నాగార్జున కూడా ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.

ఈ చిత్రం షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకుంటూ నాగార్జున రజినీ మంచితనాన్ని ప్రశంసించారు. థాయ్‌లాండ్‌లో 17 రోజులు రాత్రి వేళల్లో ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించాం. దాదాపు 350 మందితో కూడిన బృందం ఎంతో శ్రమించింది. చివరి రోజు, రజినీ గారు అందరినీ పిలిచి ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ప్యాకెట్లు ఇచ్చారు. ఇంటికి వెళ్లినప్పుడు పిల్లల కోసం ఏదైనా కొనండి అంటూ ప్రేమగా చెప్పారు. అలాంటి మనసున్నవారు చాలా అరుదుగా ఉంటారు, అని నాగార్జున భావోద్వేగంతో చెప్పారు. ఇంకా ఆయన పేర్కొన్న అంశం ఒకటి అందరినీ ఆకట్టుకుంటోంది. ఇన్నేళ్ల అనుభవం ఉన్నా, రజినీ గారు ప్రతి సీన్‌కి ముందు డైలాగ్స్‌ను

పక్కకు వెళ్లి ప్రాక్టీస్ చేస్తుంటారు. ఆయనలో ఉన్న అంకితభావం నిజంగా అందరికి ప్రేరణగా ఉంటుంది," అని అన్నారు. గోల్డ్ స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'కూలీ'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగం కాకుండా ఒక స్టాండ్ అలోన్ సినిమా అని దర్శకుడు స్వయంగా స్పష్టం చేయడంతో ఆసక్తి మరింత పెరిగింది. రజినీకాంత్ కెరీర్‌లో ఇది 171వ సినిమా. ఓ తమిళ చిత్రానికి సంబంధించి అత్యధిక ఓవర్సీస్ రేటుకు అమ్ముడై, ఈ సినిమా ఇప్పటికే ఓ రికార్డు కూడా సృష్టించింది. ఈ చిత్రంలో రజినీ, నాగార్జునతో పాటు ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ లాంటి స్టార్ క్యాస్ట్ ఉండటం విశేషం. ముఖ్యంగా రజినీ%–%సత్యరాజ్ లు సుమారు 38 ఏళ్ల తర్వాత ఒకే సినిమాలో నటిస్తున్నారు. వీరిద్దరూ చివరిసారిగా 1986లో వచ్చిన 'మిస్టర్ భరత్'లో కలిసి కనిపించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి పోటీగా వార్ 2 విడుదల అవుతున్న విషయం విదితమే.

Published & Owned by Mamidi Somaiah, H.No.3- 2-92/27 to 276/506, Rock Town Colony, LB Nagar, Hyd, Rangareddy, Telangana- 500068. Printed at Ellora Printers, LN Nagar, Industrial Estate, Uppal, Rangareddy, Telangana. Editor- Mamidi Somaiah. Ph No. 9 00933723. RNI No. TEL TEL . 12/48343